ANDHRA BHOOMI

ANDHRA PRADESH
Phones: Editorial — 74083
Office — 72344

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

110794

ఆంధ్రభూమి చందా రేట్లు	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 28–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–00
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు	
క్యాబినెట్ 99 అం॥ వరకు కాలం అం॥ 18	4–00
కంట్రాక్టు 100 అం॥ 12 వెలలకు	2–00
కంపెనీలు టెండర్లు కోర్టు నోటీసులు	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4–00

సంపుటి 4 : సంచిక 71 * సికిందరాబాద్ 13-12-1963 శుక్రవారం * 6 పేజీలు : 7 నయా పైసలు

ఇండియాపై దండయాత్ర జరపడం పాకిస్తాన్‌కు సాధ్యం కాదు

లాతితిల్లా-దుమాబారి కాల్పులపై లోక్‌సభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రధాని ప్రకటన

అవాంతర పరిస్థితిని ఎదుర్కోడానికి సైన్యం సిద్ధంగా ఉన్నదని వివరణ

అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని తమ ప్రత్యామ్నాయ అధికారికి భారత సైనిక సిబ్బంది ప్రధానాధికారి సందేశం

న్యూఢిల్లీ డిసెంబర్ 12 (యు. ఎన్. ఐ)

లాతితిల్లా, దుమాబారి ప్రాంతంలో సరిహద్దు పొడుగునా గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ జరుపుతున్న కాల్పులు భారీ యెత్తున ఇండియాపై దండయాత్ర జరపడానికి తొలి చర్యలని తాము భావించడంలేదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో అన్నారు.

అయినప్పటికీ భారతదేశం ఎటువంటి ప్రమాదానైనా యిలా ఎదుర్కొనడానికి గట్టి చర్యలు గైకొంటున్నదని కూడా ఆయన చెప్పారు. మనసైనికదళాలను సర్వసన్నద్ధంగా ఉంచాము ఏదేని అవాంతరం వస్తే ఎదుర్కొంటారని అన్నారు

లాతితిల్లా దుమాబారి ప్రాంతంలో పెనిసిలిన్ బాంబులు ఉపయోగించి పాకిస్తాన్ కాల్పులు జరుపుతూ భారత సైన్యం దృష్టి మళ్లించి తెలివితక్కువ ప్రయత్నం చేస్తోందని ప్రధాని నెహ్రూ విలేకరులతో అన్నారు.

అంతకుముందు శ్రీ లక్ష్మీ మీనన్ ఒక ప్రకటనలో అస్సాం ప్రభుత్వం నుండి నిన్న రాత్రి భారత ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం పాకిస్తానీ దళాలు రాత్రి 10 గంటల 15 నిమిషాల నుండి లాతితిల్లా దుమాబారి ప్రాంతం పొడుగునా కాల్పులు ప్రారంభించినట్టు తెలుస్తున్నదని అన్నారు

భారత సరిహద్దు పోలీసులు ఆత్మ రక్షణార్థం తిరుగు కాల్పులు జరపవలసి వచ్చినదని అన్నారు

డిసెంబర్ 11 తేదీ నాడు రోజంతా ప్రాంతం సరిహద్దు పొడుగునా కాల్పులు సాగుతూనే ఉన్నాయని ఆమె తెలిపారు

ఒకరికి గాయాలు

[illegible] ఫలితంగా భారత కాల్పులలో ఒకరికి కాలిలో గాయం తగిలి [illegible] ఆస్పత్రిలో చేర్చారు పొరుగులెవరికీ నష్టం వాటిల్లలేదు

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు [illegible] డిసెంబర్ 9వ తేదీన కాల్పులు జరిపినట్టు [illegible] డిసెంబర్ 10వ తేదీ [illegible] లాతితిల్లా దుమాబారి మధ్యలో కాల్పులు ప్రారంభించాయి.

ప్రాణమున్న 'శవం'

లండన్, డిసెంబర్ 12 (రాయిటర్)

ఒక "మృగ" స్త్రీన శవపేటికలోశవాలకుతీసుకొనివెళ్ళారు తర్వాత "శవాని"కి ప్రాణము వచ్చినట్టు కనుగొన్నారు.

మిస్ ఎల్స్ వేరింగ్ (35) అనే ఆ స్త్రీ మరణించినట్టు విల్లింగ్టన్ జనరల్ ఆస్పత్రివారు సర్టిఫికెట్ ఇచ్చారు.

శవశాలకువచ్చిన తర్వాతఆమె బ్రతికి ఉన్నట్టు కనుగొన్నారు, అదివరకే అక్కడ ఉన్న ఒకపాశాలిస్టు ఆమె స్పృహలేని స్థితిలో ఉన్నప్పటికీ ఇంకా బ్రతికి ఉన్నట్టు ధ్రువపరచారు.

ఈ సంఘటనపై నివేదికకై కాబోవర్ గుత్తర్యు శేశారు ఆమెను మళ్ళీ ఆస్పత్రికి పంపారు

పేపరుమిల్లు బదిలీపై తుదినిర్ణయం గైకొనలేదు

కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి లక్ష్మీనరసయ్య వివరణ

హైదరాబాదు డిసెంబర్ 11

రాజమండ్రి పేపరుమిల్లు బదిలీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయమేదీ గైకొనలేదని వర్కింగ్ ముఖ్యమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య నేడు కౌన్సిల్‌లో చెప్పారు ఏ విషయంపై నైనా సత్వర నిర్ణయాలు గైకొనే మన ముఖ్యమంత్రికూడా ఆవిషయంలో ప్రణాళికాయోచన చేస్తున్నారని ఆయన వివరించారు.

గోవా ఎన్నికల ఫలితాల తుది స్వరూపం

మొత్తం స్థానాలు	—	30
పోటీలేని స్థానాలు	....	30
పోటీలేని స్థానాలు	....	30
వోటర్ల సంఖ్య	....	3 50 039
పోలైన వోట్లు	....	2,60 872

పార్టీ	పోటీ చేసిన స్థానాలు	గెలిచిన స్థానాలు	పోలైన వోట్లు
మహారాష్ట్రవాది గోమంతక్	27	14	1 00,117
యునైటెడ్ గోవన్స్	24	12	74 081
కాంగ్రెస్	30	1	48,100
ఫ్రీ లాపులర్	8	...	4 589
ఇండిపెండెంట్	27	3	27 648
చెల్లనివోట్లు	....	....	10 887

నోటు :- ఇండిపెండెంట్ల వోట్లు60 మంది అభ్యర్థులకువచ్చినవి మొత్తం 86 మంది అభ్యర్థులు ధరావతు కోల్పోయారు పార్టీ లవారీ వివరాలు. ఇండిపెండెంట్లు 62 కాంగ్రెస్ 18, ఫ్రీలాపులర్ 6 యునైటెడ్ గోవన్లు 5 మహారాష్ట్రవాది 4.

గోవాలో కాంగ్రెసుకు ఘోర పరాజయం

ఇండిపెండెంట్లతో కలిసి గోమంతక్ మంత్రివర్గం ఏర్పాటుచేసే అవకాశం

పాణజీమ, డిసెంబర్ 11(పి.టి ఐ)

శనివారం నాడు వెల్వడ్డతో కూడిన గోవా అసెంబ్లీలో 14 స్థానాలు గెలుచుకొని ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలుపొందిన ముగ్గురు సభ్యులమద్దతు తమకు ఉన్నట్టుగా చెబుతున్న మహారాష్ట్రవాది గోమంతక్ అంతవరకు శీఘ్ర పాలనలో ఉన్న ఈ రాష్ట్రంలో తొలి ప్రజాస్వామిక ప్రభుత్వస్థాపనకు యత్నించడం సంభవమన పేటికాత్రి పరిస్థితిని వ్యక్తమౌతున్నది.

గత సోమవారంనాడు గోవా, డయ్యూ, డామన్‌లో జరిగిన ఎన్నికలలో వోట్ల లెక్కింపు పూర్తి కావడంతో పరిపూర్ణ మెజారిటీ లభించలేదు అయినా మెజారిటీ పార్టీ మహారాష్ట్రవాది గోమంతక్ రంగంలో నిలిచింది.

నిన్న రాత్రివరకుప్రకటించిన16స్థానాలలో యునైటెడ్ గోవన్స్‌పార్టీ 10 స్థానాలను గెలుచుకొని అగ్రస్థానాన్ని ఆక్రమించగా, కాలుగే స్థానాలతో ఉన్న గోమంతక్ నేడు ఫలితాలు ప్రకటితమై 14 స్థానాలలో 10 గెలుచుకొని అధికసంఖ్యాకతనంగా రూపొందింది.

గోవా మహారాష్ట్రలో తమణమే విలీనం కావాలనేది గోమంతక్ ప్రధాన లక్ష్యం.

నేడు ఎన్నికల ఫలితాలు వెలువడిన క్రమంలో వరుసగా మొదటి తొమ్మిది స్థానాలు గోమంతక్‌కు లభించాయి గోవా, డయ్యూ, డామన్ అనే పేరుగా సమగ్రమైన ప్రత్యేక రాష్ట్రంగా రూపొందింపవలసిన యునైటెడ్ గోవన్స్‌పార్టీకి నేడు మరొక స్థానం మాత్రమే లభించింది. యునైటెడ్ గోవన్స్ పార్టీ బలం 12 మాత్రమే

నిన్న నేడు వెలువడిన ఫలితాలలో ఇండిపెండెంట్ సభ్యులు ముగ్గురు గెలుపొందారు.

18స్థానాలలో డిపాజిట్లు గల్లంతు

కాంగ్రెసు మొత్తం 30 స్థానాలకు పోటీ చేయగా, ఒకే ఒక్క స్థానాన్ని గెలుచుకోగలిగింది. 18 మంది అభ్యర్థులవల్లనే కాంగ్రెసు అభ్యర్థులు డిపాజిట్లను కోల్పోయారు. కాంగ్రెసు పార్టీ చరిత్రలో ఇంతటి ఘోరపరాజయం సంభవించడానికి ప్రథమం.

గోవా డయ్యూ డామన్ పి. పి. సి. అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ కాలోడ్కర్, ప్రధాన కార్యదర్శి శ్రీ వర్దేశాయ్‌లకు కూడా ఓటమి తప్పలేదు. అంతకాక డి.పి.సి. కార్యదర్శి శ్రీ వర్దేశాయ్ డిపాజిట్ కూడా కోల్పోయారు, శ్రీ కాలోడ్కర్‌కు ఈ దుర్గతి పెంట్రుకల వాసిలో తప్పింది.

మార్గావోలో లోక్‌సభ స్థానాన్ని కూడా గోమంతక్ గెలుచుకొన్నది. పాంజిమ్ నియోజకవర్గాలవోట్ల లెక్కింపులో గోమంతక్ అభ్యర్థి ఇంత వరకు అగ్రస్థానంలోనే ఉన్నట్టు తెలుస్తున్నది.

డయ్యూ నియోజక వర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించగా డామన్‌లో కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందారు. ఈ నియోజక వర్గంలో మాత్రమే కాంగ్రెసు విజయం సాధించింది పరస్పర విరుద్ధ లక్ష్యాలతో పోటీ పడుతున్న మహారాష్ట్రవాది గోమంతక్, యునైటెడ్ గోవన్స్ పార్టీల అభ్యర్థులు తప్ప మరెవ్వరూ గోవాలో విజయం సాధించలేక పోయారు

లోకసభ స్థానానికి గోమంతక్ అభ్యర్థిఎన్నిక

మార్గావోలో పార్లమెంటరీ నియోజక వర్గం నుండి లోకసభకు మహారాష్ట్రవాది గోమంతక్ అభ్యర్థి శ్రీ ముకుంద్ వర్మణాత్ర ఎన్నికైనారు.

స్వతంత్ర రాజ్యంగా కెన్యా అవతరణ

దేశాభివృద్ధికి తోడ్పడగలమని స్థానిక భారతీయుల హామీ

నైరోబి డిసెంబర్ 12 (పి పి ఐ)

కెన్యా నేడు స్వతంత్ర దేశంగా అవతరించింది ప్రపంచంలో స్వతంత్ర దేశాల సంఖ్య దీనితో 35కు పెరిగింది

కొత్తగా స్వాతంత్ర్యమును పార్జించిన ఈ దేశాన్ని ప్రపంచమంతా గుర్తించిన దేశాలలో బోలెయిట్ యూనియన్ ఒకటి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో కెన్యా ప్రధాని జోమో కెన్యాట్టాకు సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ అభినందన సందేశం పంపారు

యావత్తు ఆఫ్రికా విమోచనోద్యమ చరిత్రలో ఇదిమరో ప్రముఖ ఘట్టమని కృశ్చేవ్ తమ సందేశంలో పేర్కొన్నారు.

గత పెక్కు రోజులుగా అలుముకొన్న మేఘాలు తొలగిపోయి నైరోబీలో నేడు మెండుగా ఎండ కాసింది

కెన్యాలోని పలజాతి తెగల ప్రతినిధుల నృత్య ప్రదర్శనలతో దేశం నేడు మరింత కళకళలాడింది

ఎరుపు, నలుపు, తెలుపు, ఆకుపచ్చ రంగులతో హడావిడి కెన్యాజాతీయ పతాకాన్ని కెన్యావాసులు గగనంపై ఆవిష్కరించారు పై రోబీలోని ఆయిమ్యాన్లో ఆ నేడు కర్ర పాలకుడు ఆ శిఖరాన్ని అధిరోహించాడు, ఆ శిఖరం ఎత్తు 17వేల అడుగులు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో సైనిక విన్యాసాలు విందులు వినోదాలు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి కెన్యా అభివృద్ధిని ఆకాంక్షిస్తూ వివిధ దేశాల ప్రతినిధులు తమ ప్రభుత్వాల నుండి సందేశాలు కొనివచ్చారు

స్వతంత్ర దేశంగా అవతరించాలనే ప్రజలు యావన్మంది ఆనందకోలాహలంలో ఆ అర్ధరాత్రి సమయాన మందుగుండు సామాగ్రి పేల్చిన ఫలితంగా ఆకసం యావత్తూ మిలమిల మెరిసింది కెన్యాలోని బ్రిటిష్ సైనికదళం, టాంగనికాలోనూ సైనిక దళాలతో పాటు కెన్యాసైనిక దళాలు మేళతాళాలతో విన్యాసాలు జరిపారు ఈ సైనిక విన్యాసాలు తిలకించిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

భారత జాతీయపతాక ప్రదర్శనలతో కెన్యాలోని ఆసియాదేశాల ప్రతినిధులు ప్రేక్షకులకు ఆహ్లాదం కలిగించారు ఈ నృత్య ప్రదర్శనలలో సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంలో కవి కె వజేల్ గుజరాతీలో గేయం రచించారు. భారత జాతీయుల ప్రతినిధుల బృందం ఈ గేయాన్ని ఆలాపించింది.

ఎడింబరో డ్యూక్ మా, కెన్యాటామా నైరోబీ నేడు గౌరవ పౌర పత్రంఇచ్చి సత్కరించింది.

ఉద్యానవనంలో జరిగిన విందుకు వివిధదేశాల అతిథులూ హాజరయారు.

ఇదిఇలా ఉండగా, స్వతంత్ర కెన్యా సేవకు తమ జీవితాలను అంకితం చేస్తామని ప్రతిజ్ఞ యామినూ ప్రధాని కెన్యాట్టాకు భారత జాతీయులు సందేశాలు పంపారు.

కెన్యాఆర్థికాభివృద్ధి కృషిలోగణనీయమైన సేవచేయడానికి మరోమారు సంసిద్ధత ప్రకటిస్తూ ప్రధానికెన్యాట్టాకు నైరోబీలోని భారత వాణిజ్యమండలి సందేశం పంపింది

మంబాసా నుండి విక్టోరియా సరస్సు ఒడ్డునగల కిసుమ వరకూ స్వాతంత్ర్య దినోత్సవాలుఅతివైభవంగా జరిగాయి

కెన్యా జాంజిబార్ దేశాల స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆ రెండు దేశాలకు అభినందనం చేస్తూ నైరోబీయా పత్రికలు సంపాదకీయాలు వ్రాసారు

లండన్ ఉత్సవం

వలస పాలననుండి విముక్తి పొంది కెన్యా స్వాతంత్ర్య దేశంగాఅవతరించిన సందర్భంలో కెన్యా జాతీయ పతకాన్ని లండన్‌లో ఆవిష్కరించారు

కెన్యా తొలి రాయబారి డాక్టర్ పి యస్ కరంజాకు జాతీయపతాకాన్ని బహుకరించగానే వందలాది కెన్యా విద్యార్థులు ముక్త కంఠంతో విజయాలు చేసారు

స్వాతంత్ర్య సముపార్జనకై ప్రాణాలు అర్పించిన కెన్యా స్వాతంత్ర్య సమర యోధులకు ఎన్నటికీ విస్మరించరాదని కరంజా అన్నారు.

కామన్‌వెల్తులో కెన్యా ప్రవేశించగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు కెన్యాట్టాకు బ్రిటిష్ ప్రధాని హ్యూమ్ సందేశం పంపారు

భారత దేశంతో దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీలో కెన్యా కౌన్సిలర్‌ను నియమిస్తామని కెన్యా ఆర్థిక మంత్రి నిన్న ప్రకటించారు పై రోబీలో హైకమిషనర్‌ను నియమించడమన్నట్టు భారత ప్రభుత్వం చేసిన ప్రకటనను పురస్కరించుకొని కెన్యా ఈ నిర్ణయం గైకొన్నది

రష్యా పరిగణన

కెన్యా దేశాన్ని రష్యాగుర్తించినట్టు టాస్ వార్తాసంస్థ నిన్న ప్రకటించింది రాయబారుల స్థాయిలో కెన్యాతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవడానికి రష్యా సంసిద్ధత ప్రకటించినట్టు కూడా టాస్ పేర్కొన్నది.

భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభల కార్యక్రమం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (పిటిఐ)

ప్రధాని నెహ్రూ నివాస గృహంలో యీ నెల 29వ తేదీనుంచి మూడు రోజుల పాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమవుతుంది.

ఈ మూడు రోజుల సమావేశాలతరం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తిరిగి జనవరి 5వ తేదీన భువనేశ్వర్ కాంగ్రెసు సమావేశ సందర్భంలో సమావేశమవుతుంది

భువనేశ్వర్ కాంగ్రెస్ సమావేశ కార్యక్రమానికి తుదిరూపం యిచ్చారని ఎ ఐ సి సి, జారీ చేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తోంది.

భువనేశ్వర్ కాంగ్రెస్ సమావేశ కార్యక్రమ వివరాలు; జనవరి 5వ తేదీ సాయంత్రం 6 గంటలకు వర్కింగ్ కమిటీ సమావేశం, జనవరి 6వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు వేళాపాళా విస్మరణ మధ్యాహ్నం 3 నుంచి 7 దాకా విషయనిర్ణయ సంఘ సమావేశం. రాత్రి 9-30 అకు వర్కింగ్ కమిటీ సమావేశం. జనవరి 8వ తేదీ ఉదయం 9-30 నుంచి ఒంటిగంటదాకా తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి 7 గంటల దాకా విషయ నిర్ణయ సంఘ సమావేశం, జనవరి 9వ తేదీ ఉదయం [illegible] నుంచి [illegible] నిర్ణయ సంఘ సమావేశం సాయంత్రం 3 గంటలనుంచి 7 గంటలదాకా బహిరంగ సమావేశం, జనవరి 10వ తేదీ ఉదయం 9-30 నుంచి ఒంటిగంటదాకాను తిరిగి మధ్యాహ్నం 3 నుంచి 7 దాకా బహిరంగ సమావేశం.

జనవరి 11వ తేదీన మరొక బహిరంగ సమావేశం జరుగుతుందని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

మరాఠ్వాడా విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి

ఎనిమిది మంది అరెస్టు : పరీక్ష ఫీజు హెచ్చించినందుకు నిరసన ప్రదర్శనలు

పూర్ గాబాద్, డిసెంబర్ 12

పరీక్షరుసుము ఎక్కువ చేసినందుకు నిరసనగా యూనివర్సిటీ ఆవరణలో ప్రదర్శనలు చేస్తున్న సుమారు 8 వేల మంది మరాఠ్వాడా యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులునిన్న స్వల్పంగా లాఠీచార్జి చేశారు

ఈ సందర్భంలో ఎనిమిది మంది అరెస్టు చేశారు

వైస్ చాన్సలర్ రిజిస్ట్రారుపై విద్యార్థులు [illegible] ప్రారంభించగా లాఠీచార్జి చేశారు.

[illegible] విద్యార్థి వర్గం యీ [illegible] నిర్వహించింది ఈ ప్రదర్శనలో విద్యార్థులు నగరంతో [illegible] ఈ ప్రదర్శనలలో సుమారు [illegible] మంది విద్యార్థులు కూడా పాల్గొన్నారు

ఊరేగింపు అనంతరం, విద్యార్థులు వైస్ చాన్సలర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు

ఈ నెల 21వ తేదీన జరిగే యూనివర్సిటీ అధికారుల సమావేశంలో విద్యార్థులతో కాలేజీలను పరిశీలిస్తామని వైస్ చాన్సలర్, విద్యార్థులకు హామీ యిచ్చినట్టు తెలుస్తోంది

యూనివర్సిటీ కార్య నిర్వాహకవర్గం పీటు తీర్మానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకుని సరిక రుసుమును పెంచట జరిగిందని చాన్సలర్ అన్నారు

యూనివర్సిటి వైస్ చాన్సలర్ యిచ్చిన హామీపై సంతృప్తి చెందని విద్యార్థులు, వైస్ చాన్సలర్, రిజిస్ట్రారుల కార్యాలయాలపై రాళ్లు విసరటం ప్రారంభించారు

యూనివర్సిటీ ఆవరణలో పోలీసులు కాపలా కాస్తున్నారు.

ఇండియాకు 10 కోట్ల షిల్లింగుల మేరకు ఆస్ట్రియా రుణసహాయం

ఒప్పందంపై ఇరుదేశాల ప్రతినిధుల సంతకాలు

వియన్నా, డిసెంబర్ 12 (రాయిటర్)

భారత దేశానికి 10 కోట్ల షిల్లింగుల (ఆస్ట్రియా) మేరకు రుణసహాయం అందజేసే విషయంపై ఆస్ట్రియా, భారత దేశాలమధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై ఇరుదేశాల ప్రతినిధులు నిన్న అక్కడ సంతకాలు చేసినట్టు ఆస్ట్రియా ప్రభుత్వము, భారత రాయబార కార్యాలయమూ ప్రకటించాయి

ఈ రుణంపై ఐదున్నర శాతం వడ్డీ చెల్లించాలి. ఈ సొమ్మును 1964 వ సంవత్సరం ఆఖరుకల్లా వెచ్చించాలి.

1967 నుండి ఏడేళ్ళలోగా ఈ రుణాన్ని తిరిగి చెల్లించాలని భారత రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నారు

తిబ్బియా కళాశాల విద్యార్థులసమ్మెవిరమణ

న్యూఢిల్లీ డిసెంబర్ 11

తిబ్బియా కాలేజి విద్యార్థులు నేడు సమ్మె విరమించారు.

వలసలకు సత్వర స్వాతంత్ర్యప్రదానానికై బ్రిటన్‌కు జనరల్ అసెంబ్లీ ఆదేశం

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 12 (రాయిటర్) ఫిజీకి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వడానికి సత్వర చర్యలు గైకొనవలసిందిగా, ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ బ్రిటన్‌ను నిన్న కోరింది.

చేతులెత్తే పద్ధతిమీద జరిగిన వోటింగ్‌లో 78 మంది తీర్మానానికి అనుకూలంగా వోటు చేశారు 31 మంది వోటింగ్‌లో పాల్గొనలేదు. బ్రిటన్ కూడా ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఐక్యరాజ్యసమితికార్యదర్శులోనూచించిన ప్రకారం, ఫిజీలో స్వపరిపాలనను అభివృద్ధి చేయటమే బ్రిటన్ విధానమని ఐక్యరాజ్యసమితిలో వోటింగ్‌కుపూర్వం బ్రిటిష్ ప్రతినిధి శ్రీ సోల్ కింగ్ అన్నారు

జేశస్వాతంత్ర్యం అనేది వారి ప్రస్తుత సమస్యకాదని, ఫిజీ పౌరులు పుష్టం చేశారని ఆయన అన్నారు.

బ్రిటన్‌తో, ఫిజీ ప్రజల సంబంధాలను సరిపరిగించేవిధంగా, ఒక రాజ్యాంగాన్ని రూపొందించడానికి కాలాలోనే 12 నెలల కాలంలోను ఒక సమావేశాన్ని జరపాలని బ్రిటిష్ ప్రభుత్వం ప్రతిపాదించిందని ఆయన అన్నారు

రొడీషియా త్వరలో స్వతంత్రం కాగలదని ఆశాభావం

ఉత్తర రొడీషియా త్వరలో స్వాతంత్ర్యాన్ని పొందగలదని జనరల్ అసెంబ్లీ ఆశాభావాన్ని వెలిబుచ్చింది.

ఉత్తర రొడీషియాలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వంతో చర్చలు జరిపి ఉత్తర రొడీషియా స్వాతంత్ర్యానికి ఒక తేదీ నిర్ణయించవలసిందిగా, బ్రిటన్‌ను కోరుతూ, ఒక తీర్మానాన్ని పక్కగ్రీ

(మిగతా 2 వ పేజీలో)

మరో 6 స్పిన్నింగు మిల్లులకు లైసెన్సులు

ప్రభుత్వం సంకల్పించినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12

మూడవ ప్రణాళిక మిగులుకాలంలో మరో ఆరు స్పిన్నింగు మిల్లులకు లైసెన్సులు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించినట్టు ముఖ్యమంత్రి శ్రీ సిలం వెంకటరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రస్తుతానికి ఆదిలాబాద్ కృష్ణా, తూర్పు గోదావరి, చిత్తూరు నెల్లూరు, కడపజిల్లాలకు ఈ మిల్లులు కేటాయింపు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రస్తుతం రాష్ట్రంలో మూడు స్పిన్నింగు మిల్లులు పనిచేస్తున్నాయని తీరాల, [illegible] హైదరాబాదీలలో అవి [illegible] అయిన లభిస్తారు [illegible] మిల్లు జాలాలాలు గా పనిచేస్తున్నదని తీరాల మిల్లు [illegible] సంవత్సరంలోనే పని ప్రారంభించవచ్చని, కనీ [illegible] సాగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు హైదరాబాదీలో గల చేనక్స్పిన్నింగు మిల్లు విషయంలోనే కొంతకాలం క్రితం ఇబ్బంది ఉండేదని, ఇప్పుడుమాత్రం మిల్లు పరిస్థితి మెరుగైనట్టు తెలిసిందని ముఖ్యమంత్రి అన్నారు.

జాయింటు కలెక్టర్ల రివర్షన్లు

వ్యయక్రమం దృష్ట్యా ఆవసరమైన చోటల్లా జాయింటు కలెక్టర్ల పదవులను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ కె వి పదవన్న ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో రెండు జిల్లాలలో జాయింట్ కలెక్టర్ల రివర్షన్లకై ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసిందని, ఒక అధికారి సెలవుపై వెళ్ళినందువల్ల ఒక అధికారిని మాత్రం రివర్టు చేయడం సాధ్యపడిందని ముఖ్యమంత్రి చెప్పారు

అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ జాయింటు కలెక్టర్లు ప్రస్తుతం సేవలం హైదరాబాద్, విశాఖపట్నం జిల్లాలలో మాత్రమే ఉన్నారని ముఖ్యమంత్రి తెలియ జేశారు.

యు. పి. బీహార్ రాష్ట్రాలలో చేరకుధర మణుగుకు రు. 2

ప్రభుత్వ నిర్ణయంపై లోకసభలో ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబర్ 12 (యు ఎన్ ఐ)

ఉత్తర ప్రదేశ్ తూర్పు ప్రాంతంలోను బీహార్ ఉత్తర ప్రాంతంలోను, పంచదారఫ్యాక్టరీలన్నీ చేటినుంచిరైతుకు మణుగు ఒకటికి రెండు రూపాయల చొప్పున చెల్లించాలని, కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ లోక్‌సభలో నేడు ప్రకటించారు ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ థామస్ రాజ్యసభలో యీ ప్రకటనను చదివారు.

ఈ చెరుకు ధర హెచ్చింపు చర్య శాస్త్రీయమైనదని యీ వంటశాలంలోనే యీ ధర వర్తిస్తుందని, మం.త్రి అన్నారు

జోర్డాన్ రాజు నగరానికి రాక

హైదరాబాద్ డిసెంబర్ 12

జోర్డాన్ రాజుహుస్సేన్ నేటి మధ్యాహ్నం వచ్చారు.

పంచాంగం

శుక్రవారం
13-12-1963

శ్రీ శోభకృత్ సంవత్సర కార్తీక బహుళ త్రయోదశి రాత్రి 2 30వరకు విశాఖ రాత్రి 1-39 వరకు. శేష వర్జ్యం ఉదయం 6-48 వరకు పునర్వర్జ్యం తెల్లవారుజామున 6-7 మొదలు

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు నిలవడ, వ్రతి నూలు పెరుగుదల మూలము మంది అవసరాలు తేజి

రైతులకు:- కోతలకు, పశువుల కొనుటకు మంచిది

మంచిచెడ్డలు:- ప్రయాణాలకు విదులకు, వాతకోతలకు, కాలిన పనులు చేయుటకు బంధువులతో వ వహరించుటకు స్వీకరించుటకు అనుకూలము

అదృష్ట సంఖ్యలు: 6-4-0.

ఆంధ్రభూమి

శుక్రవారం, డిసెంబరు 13-63

గోవా ఎన్నికలలో జాతీయవాద విజయం

గోవా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయం పొందినప్పటికీ ఫలితాలను చూసి ఆందోళన చెందనక్కర లేదు. ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ రాలేదన్నది ఒక విధంగా వాస్తవం కాదు. నెగ్గిన ముగ్గురు ఇండిపెండెంట్ల లోనూ యిద్దరు యథార్థానికి ప్రజాసోషలిస్టు అభ్యర్థులు. వారికీ, గోమంతక్ పార్టీకీ ఒప్పందం ఉంది. ఆ పార్టీ సహాయంతోనే గెలిచారు. అంచేత వారుకూడా ఆ పార్టీకి చెందినట్లే లెక్క. అప్పుడు గోమంతక్ పార్టీ సభ్యుల సంఖ్య 16 అవుతుంది. అది పూర్తి మెజారిటీ కనుక (మొత్తం సభ్యుల సంఖ్య 30) ఆ పార్టియే ప్రభుత్వాన్ని స్థాపిస్తుందని అనుకోవచ్చును.

కాంగ్రెస్ ఓటమి కారణాలు క్రమక్రమంగా కాని తేటతెల్లం కావు. ప్రస్తుతానికి ఊహాగానాలతోనే సంతృప్తి పడాలి. 30 సీట్లలో కాంగ్రెస్ గెలుచుకున్నది ఒకే ఒక సీటు అంటే, సిగ్గుచేటైన విషయం. ఐతే ఒకటి: గోవాలో కాంగ్రెస్ అసేది ఎక్కడుంది? గోవా విమోచనం జరిగి సరిగ్గా రెండేళ్లయింది. ప్రజానాయకులనేవాళ్లు అక్కడ తయారవడానికి సమయం చాలదు. మతమూ, కులమూ, స్థానిక పరిస్థితులూ-వీటినిబట్టి కొందరు పెత్తందారులు రాజకీయాలను చేపట్టారు. అవన్నీ కనిపెట్టి కొంతకాలం నిరీక్షించవలసిన కాంగ్రెస్, తొందరపడి అక్కడకూడా శాఖను తెరిచింది. పదిహేనేళ్ల అనంతరం యిప్పటికింకా కాశ్మీర్‌లోనే కాంగ్రెస్ పార్టీ అనేది లేదుగదా, గోవాలో ఎందుకప్పుడే స్థాపించాలి? స్థానికంగా కాంగ్రెస్‌కు చరిత్ర లేదు. పోలీసు చర్యకు పూర్వం విమోచనోద్యమాలలో పాల్గొన్న వారు కూడా కాంగ్రెస్ పార్టీవారు కానేకారు సోషలిస్టులూ. మహారాష్ట్ర ఉద్యమం వారూ, తొందరు క్యాథలిక్కులూ పాల్గొన్నారు. ఏ కొంచెమో వారికే గోవా ప్రజలతో సంబంధం ఉంది. అంచేత తత్సంబంధీకులే యిప్పుడు ఎన్నికలలో గెలిచారు.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఢిల్లీలో కూర్చుని, గోవా అవకాశవాదుల మాటలను నమ్మి, వాళ్ళనే అక్కడ కాంగ్రెస్ ప్రతినిధులను చేసింది. అభ్యర్థులను ఎంపిక చేయడంలో ఘోరమైన పొరపాట్లు చేసిఉండాలి. స్థానిక పరిస్థితులు తెలియక, పరిస్థితులు తెలియక, పప్పులో కాలు వేసింది. తక్కిన దేశంలో "కాంగ్రెస్" పేరు చెపితే వోట్లు పడతాయికాబట్టి. అక్కడ కూడా పడతాయనుకున్నారు. గోవాలో "కాంగ్రెస్" అనే మాటకు చరిత్రలేదనీ అంచేత ప్రజలకు ఏ విధమైన "సెంటిమెంటూ" ఉండదనీ అర్థం చేసుకోలేకపోయారు. అనవసరంగా సాహసానికి తలపడ్డారు. ఇప్పుడు దిమ్మదిరిగి పోయేటట్లు దెబ్బతిన్నారు.

ఐతే - కాంగ్రెస్ ఓడిపోయిందని కాంగ్రెస్ పెద్దలు బాధపడవచ్చు గాని. ఎన్నిక ఫలితాలు సంతోషకరంగానే ఉన్నాయి. మహారాష్ట్ర వాదీ గోమంతక్ పార్టీ అనేది జాతీయవాదుల పార్టీ. గోవాను తక్షణం మహారాష్ట్రలో కలిపివేయాలని పట్టుబడుతున్న పార్టీ. గోవాస్థ సంస్కృతి ప్రత్యేకమైనదనీ అంచేత, ప్రత్యేక రక్షణలు కావాలనీ జరుగుతున్న ప్రచారానికిది గొడ్డలిపెట్టు. గోవా ప్రజలలో అత్యధికులు బేషరతుగా మహారాష్ట్రలో లీనం కావాలని కోరుతున్నారనేది స్పష్టంగా రుజువైంది. "మీది ప్రత్యేక సంస్కృతి. మిమ్మల్ని వేరే ఉంచి రక్షిస్తాము." అని నెహ్రూ అన్నప్పటికీ, "మాది వేరే సంస్కృతీ కాదు చింతకాయా కాదు. మేమూ భారతీయులమే. మహారాష్ట్రీలు మాకు రక్తబంధువులు. వాళ్ళలో చేరిపోతాము." అని ఖచ్చితంగా జవాబు చెప్పారు.

ఎన్నికలద్వారా అలాంటి తీర్పు గోవన్లు చెప్పడం సంతోషకరం కాదా? పోర్చుగల్‌కు యిది ఆఖరి చెంపపెట్టు అంచేత కాంగ్రెస్ పెద్దలు బాధపడనక్కర లేదు సరిగదా, ఆనందించాలి. కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారుగాని, కాంగ్రెస్ జాతీయవాదం గెలిచింది. పోలీసు చర్యను గోవన్లు సమర్థించారని ప్రపంచానికి రుజువైంది. కాంగ్రెస్ పెద్దలు యీ సత్యాన్ని విస్మరించి మానసికంగా సర్దుబాటు చేసుకోకపోతే, గోవన్లు కాంగ్రెసును ఓడించారు కనుక, నెహ్రూ ప్రభుత్వపు పోలీసు చర్యను ఖండించారనే తప్పుడు ప్రచారం జరిగే ప్రమాదం ఉంది. అభ్యర్థులెవరైనా, గెలిచినది జాతీయవాదమనే అంశానికి ప్రాధాన్యమిచ్చి లోకానికి చాటాలి. లేకపోతే జాతీయ వ్యతిరేకశక్తులు, పోర్చుగల్ అభిమానులు ఆ అంశాన్ని మభ్యపెట్టి మసిపూసి మారేడుగాయ చేస్తారు. కాంగ్రెస్ ఓడిపోయినా ఫరవాలేదు. కాని, యునైటెడ్ గోవన్ల పార్టీకి మెజారిటీ రాకపోవడం సంతోషించదగినది. ప్రత్యేక సంస్కృతి అనే నినాదం వెనుక మతానికి ప్రాధాన్యమిచ్చి జాతీయవాదానికి లోలోపల ఎసరు పెట్టే వర్గాలను అత్యధిక ప్రజలు నిరాకరించారనేది సంతోషకరం.

ఘనా ప్రధాన న్యాయమూర్తి బర్తరఫ్

ఆక్రా, (ఘనా) డిసెంబర్ 12 (ఎ పి) ఘనాఅధ్యక్షులు ఎన్. క్రూమా అంతరంగిక సిబ్బందిలోని ముగ్గురు మాజీ సభ్యులను దేశద్రోహ నేరంనుంచి విడుదల చేసిన ప్రత్యేక కోర్టుకు వాయిదాపడిన ఘనా ప్రధాన న్యాయమూర్తి సర్ ఆర్కు-బోరా (69)ను న్యాయమూర్తి పదవినుంచి తొలగించారని అధ్యక్షకార్యాలయం విన్న వ్రకటించింది.

రాజకీయ పర్యావలోకనం

అవకాశవాది మావ్ సేటుంగ్ పిల్లిమొగ్గలు

చైనాలో ఆర్థికపట్టాలు సంభవిస్తున్నట్లు పెకింగు పాలకులు తమకుతాముగా అంగీకరించడం ప్రజలకు వాస్తవిక విషయాలను తెలియజేద్దామన్న సదుద్దేశ్యం కావేకాదు సోవియెట్ రష్యా ఇతర కమ్యూనిస్టు దేశాలతో చైనా కుసిద్ధాంత రీత్యా తెలిసేగతున్న యుద్ధంలో జాతీయ పడుతుదుకులను ప్రజల అగుదాలుగా ఉపయోగించడమే చైనా వాలక్ష్యం చైనా ఆర్థికోద్యోగాలను ప్రతిఘటించలేకుండా వున్నది

ఈ ప్రచారపు ఎత్తుగడవల్ల యితర ప్రయోజనాలుకూడా వున్నాయి. ప్రజలను మరింత కష్టపెట్టి. చైనా ప్రస్తుత విదేశాంగ విధానం కూలూకు అవసరతల విషయంలో ప్రజలను నోరెత్తకుండా చెయడం ముఖ్య ప్రయోజనం.

సోవియెట్ రష్యా ఆర్థిక సహాయాన్ని ఉపసంహరించడం విపరీతనష్టమని చైనా యిప్పుడు బహిరంగంగా అంగీకరించింది గతకొలది సంవత్సరాలుగా సోవియెట్ రష్యా-చైనాను ద్రోహం చేస్తున్నదని జాతీయపిచ్చుళ్ళు కాంగ్రెస్ ఒక ప్రకటన చేసింది పీపుల్సు డెయిలీ డిసెంబరు 8వ తేదీ సంచికలో పై విధంగా ఒక సంపాదకీయం వ్రాయడం జరిగింది.

ఆ సంపాదకీయంలో యిలా వుంది. "ఈ కాలంలో చైనాకుఅనుకూలించిన యిబ్బందులు సంభవించాయి. 1960 జూలైలో రష్యా చైనాను వత్తిడిచేసి, చైనా-రష్యా కమ్యూనిస్టుపార్టీల మధ్య విభేదాలను ప్రభుత్వ కార్యకలాపాలకు పైకం విస్తరించవలయడానికి ప్రయత్నించింది అప్పటివరకూ చైనాకు ఎగుమతి అవుతున్న 1890 రకాల సరుకుల ఎగుమతిని ఆకస్మికంగా రష్యా నిలిపివేసింది 343 కంట్రాక్టులను రద్దుచేసింది, ప్రతిఫలాల వినిమయ వత్రకానికి సంబంధించిన అనుబంధ పరంపరలను రద్దు చేసింది అటు తర్వాత పనిముట్లు, పరికరాల ఎగుమతులను కోత కోసింది.

పై చర్యలన్నీ చైనాకు విపరీతమైన పట్టాన్ని కలిగించాయి. జాతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వత్రకం దెబ్బతిన్నది. వత్రమమైనవిధానాలకొరకుకూడ అందుకు కొంత కారణమనుకోండి. 1959, 1960, 1961 సంవత్సరాలలో ప్రకృతి వైపరీత్యాలవల్ల ఘోరనష్టాలు కలిగాయని చైనా చెపుతూ వచ్చింది

మాస్కోతో సిద్ధాంతరీత్యా ఏర్పడిన విభేదాలవల్ల భౌతిక సహాయంలభించే అవకాశం పోయిందనీ, సాంకేతిక, వైజ్ఞానిక సహాయ కూడా తప్పిపోయిందనీ సకల ప్రపంచానికి తెలుసుగానీ చైనా ప్రజలకు మాత్రం తెలియదు సోవియెట్ రష్యా. తూర్పు ఐరోపా రాజ్యాలలో చైనా వ్యాపారం మూడోవంతు తగ్గింది సోవియెట్ రష్యా సహాయంతో చైనాలో నెలకొల్పబడిన ఫ్యాక్టరీలను నిర్వహించడంలేదు.

ఒకవైపున పెట్టుబడిదారీ దేశాలను దుయ్యబట్టుతూ వుండడం మరోవైపున ఆదేశాలతోనూ వ్యాపార సంబంధాలు ఏర్పచుకునేందుకు చైనా ఆవత్రయం పడుతూ వుండడం — యీ రెంటిమధ్య వివక్షాపాలు చైనాకు గోచరమవడంలేదు

చైనా ఉపప్రధాని, పోఇపో క్యూబా వత్రికకు పంపిన వ్యాసంలో యిలా వ్రాశారు. "సోషలిస్టు వద్దతులతో పరిశ్రమలను అభివృద్ధిచేసుకునేందుకు చైనా పాశ్చాత్య" మిత్ర "రాజ్యాలనుంచి సోషలిస్టు" పాఠార్థ "రాజ్యాలనుంచి కూడా సాంకేతిక సహాయాన్నీ, భౌతిక సహాయాన్ని పొందుతూ వుంటుంది"

అంతేకాదు, సోవియెట్ సహాయం లేకుండానే చైనా ప్రగతి వథంలో పురోగమించగలదనీ, దానికి కారణం చైనాలో అత్యున్నత స్థాయికి చెందిన సోషలిస్టు వ్యవస్థ అమలులో వుండడమే అనీ, ఎత్తు క్రమచైనా ఒక్కే 70 కోట్ల మంది ప్రజలూ, అనేక వత్రికలకు తట్టుకున్న పరిణామ పాత్ర నాయకత్వం చైనాకు గొప్ప ఆస్తులనీ కూడా ఆయన ఆ వ్యాసంలో గొప్పలు చెప్పుకున్నారు కాని, ఆరు వారాలయినా తిరగకముందే చైనా అధికారికంగా పై సిద్ధాంతాన్ని జాతీయ ప్రజా కాంగ్రెసుకు సమర్పించిన నివేదికలో ఖండించింది

ఒకవైపున స్వయం సహాయక మార్గాన్ని పాటిస్తున్నామని వగల్చాలు చెబుతూ, మరోవైపున విదేశాలనుంచి పెట్టుబడి దారీ దేశాలని కావేకాస్తున్న దేశాలనుంచీ సాంకేతిక, ఆర్థికాది సహాయాలు పొందడానికి సర్వప్రయత్నాలూ సాగిస్తూ వుండడం చైనాకు పరిపాటి అయిపోయింది.

ఈవరస్వర విరుద్ధ చర్యలు పెకింగుకు కలవరపరుస్తున్నట్లులేదు. మావో పాస్తలామవం వల్ల పెట్టుబడిదారీ దేశాల నుంచి వచ్చే విషం కూడా సోషలిస్టు అమృతంగా మారిపోతోందని రోజు ఎలుడో పెకింగు ప్రచార నిర్వాహకులు సగర్వంగా ప్రకటించినా మనం ఎంత మాత్రం ఆశ్చర్య పోనక్కరలేదు.

రంజన్ రే

వినాయకుడి వీణ

ప్రబోధ నాటకం — పోనీ ప్రచార నాటకం—రక్తికట్టించడమే కష్టం. ఈ రోజులలో సాంఘిక నాటకాలను రక్తి కట్టించడమే కష్టంగా ఉంది. ప్రేమ, విరహం, ప్రణయ యివన్నీ ఉన్నప్పటికీ, జనబాహుళ్యాన్ని అతగా ఆకర్షించడ లేదు మంచి నాటకాలకు కరువు ఏర్పడిందని బొళ్ళాహిక నాటక సమాజాలవారు అంటూనే ఉన్నారు. అలాంటి పరిస్థితిలో ప్రచార నాటకానికి సాహిత్య గౌరవాన్ని సాధించి సజీవమైన వ్యక్తుల భావసంఘర్షణను చిత్రించి ప్రేక్షకుల హర్ష ధ్వనులను అందుకోవడమంటే, పొమాన్యమైన విజయంకాదు.

నాటక రచనలో, ప్రదర్శనలో సిద్ధహస్తుడైన శ్రీ కె. ఎల్. నరసింహారావు అలాంటి విజయాన్ని యిటీవల పొందించారు. ఆయన వ్రాసిన "అగ్ని పరీక్ష" నాటకం యిటీవల హైదరాబాదు రవీంద్రభారతిలో ప్రదర్శితమైనప్పుడు, ప్రేక్షకులు ఒక అనిర్వచనీయమైన ఆనందాన్ను భూతిని పొందారు. ప్రచారనాటకాన్ని ఆయన అంతరక్తి కట్టించారంటే ఆయన నాటకీయ ప్రతిభ సామాన్యమైనది కాదు.

* * *

"అగ్నిపరీక్ష" ప్రచారనాటకం. చైనా నరిహద్దు దురాక్రమణను ఆధారంగా తీసుకుని ప్రబోధాత్మకంగా శ్రీ కె. నరసింహారావు సుమారు సంవత్సరం క్రితమే ఆ నాటకాన్ని వ్రాశారు; తమ బృందంతో అక్కడక్కడ ప్రదర్శించేశారు కూడా. క్రమంగా అది ప్రభుత్వ దృష్టికివచ్చి, సమాచారశాఖవారి ఆధ్వర్యంలో రాజధానిలో ప్రదర్శన జరగడానికి సరిగ్గా పదిరోజుల్లో జరిగేటట్టుంది.

యుద్ధ ప్రచార నాటకాలు యీ పదిరోజులలోనూ ఎన్నో వచ్చాయి. కాని, అవన్నీ ఒకయెత్తు, "అగ్నిపరీక్ష" ఒక యెత్తు తక్కినవాటికి దీనికి పోలికలేదు. తక్కినవి నినాదాల క్రోడీకరణ అయితే యిదిఒక సిద్ధహస్తుడి చేతిలో తయారైన కళాఖండం. ఇందు జీవన్మనుష్య సమూహం ఉంది; పాత్రలకు రక్తమాంసాలున్నాయి. వాళ్ళు మనుషులు మాటాడే భాష మాటాడతారు. వాళ్ళఅనుభూతులు ప్రేక్షకులను కదలించి వేస్తాయి. ఐనప్పటికీ, చెప్పదలచుకున్న సందేశం ప్రస్ఫుటంగా అందరికీ అర్థమవుతుంది. ప్రచారనాటకం కదా అని సహజశ్వాసానికి లోపం లేదు. సిద్ధహస్తుడి చేతిలోనే వీటన్నింటి సమన్వయం సాధ్యమవుతుంది. శ్రీ కె. ఎల్. నరసింహారావు అలాంటి సిద్ధహస్తుడు.

* * *

అలాంటి చక్కని నాటకాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజధానిలో ప్రదర్శించ చేసిన సమాచార, న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు యింకా అభివందనీయులు. మంత్రి శ్రీ పి. వి. సాహితీ వేత్తలనీ, చక్కని రచయితలనీ అందరికీ తెలుసు. ఐతే తాను నిర్వహిస్తున్న పదవి వల్లనోయేమో మనుషులతో మాటాడేటప్పుడు కొంచెం కటువుగా, దర్పంగా ఉన్నట్లు కనబడతారు అది కేవలం బాహ్యప్రవృత్తి కావచ్చు. ఆయన వ్యక్తిత్వానికి, విజ్ఞాన శక్తికి తోడుగా మృదువుగా, ఆప్యాయంగా వ్యక్తులను వలకరించే చొరవ్యంకూడా ఉన్నట్లు అంతరంగికులకు కాని తెలియదేమో ఏమైతేనేం. "అగ్ని పరీక్ష" నాటకాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆయన ప్రదర్శించజేయడం సుదినం.

వ్యవధి స్వల్పమైనా, ఇండియన్ నేషనల్ థియేటరువారు చక్కని నటవిధానంతో నాటకాన్ని ప్రదర్శించడంలో కృత కృత్యులైనారు. ఇంకా వ్యవధి ఉంటే, ప్రదర్శన యింకా నిర్దుష్టంగా ఉండేది. చిన్న చిన్న లోపాలుకూడా వివరింపబడేవి. ఎంతటి అనుభవజ్ఞులైనా నటీనటులైనా, ఆరు రోజుల వ్యవధిలో నాటకాన్ని ప్రదర్శించడమంటే అసాధ్యం అప్పటికి శ్రీ పి ఆర్. కృష్ణ ఎంతో శ్రద్ధ తీసుకుని, శ్రమపడి, ప్రదర్శన జయప్రదం చేశారు.

* * *

రక్షణ ప్రచార నాటకమంటే పేషాయుద్ధరంగం, సైనికుల వీరోచిత కార్యాలు, మిలిటరీ ఆఫీసర్లు కాళికాదేవి ఆలయం, పూజారుల వేషంలో దేశభక్తులు—అన్నీకలగాపులగంచేసి, తొన్నినాటకాలను అక్కడక్కడ పొడిగి వంచకూళ కషాయం చేయడం సులభం. అలాంటి నాటకాల ప్రదర్శనలమలోగడ సమాచారశాఖవారు ఏర్పాటు చేశారు అలాంటి నాటకాలకు "ఆత్మ" ఉండదు, ప్రేక్షకులను లోలోపల కదిలించవు.

ఒక కాల్పనిక పరిస్థితిని యితివృత్తంగా తీసుకుని విశ్వజనీనమైన మానవ విలువలను జోడించి, ఒక దృశ్యకావ్యం తయారుచేయడం శ్రీ కె.ఎల్. నరసింహారావు గారికే యింతవరకూ సాధ్యమైంది. విగుపైన యితివృత్తం; రాజకీయ సమస్యలను కూలంకషంగా అర్థం చేసుకొని, వాటిని మానవత్వపు విలువలలోకి మార్చడం, మారుస్తూ సహజశ్వాసాన్ని పోషించడం — యివన్నీ మనకు అగ్ని పరీక్షలాగ గోచరిస్తాయి, సున్నితమైన హాస్యం, గాఢమైన ఆవేదన, ప్రేక్షకుల గుండెలకు హత్తుకుంటాయి. దాంతో ప్రచార నాటకానికి సాహిత్యస్థాయి వచ్చింది, సింబలిజాన్ని శ్రీ కె. ఎల్. అత్యద్భుతంగా వాడుకున్నారు. సంభాషణలు చురుకుగా చక్కచక్కా నడిచాయి, వెయ్యి ప్రచార గ్రంథాలు వ్రాసినా వివరించలేని అనేక సమస్యను నాటక ప్రక్రియద్వారా శ్రీ కె. ఎల్. అశాలగోపాలానికీఅర్థమయేటట్లు వివరించారు.

"అగ్ని పరీక్ష" నాటకం రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించదగినది, అంతేకాదు ప్రదర్శించడం అవసరంకూడా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు సమాచార శాఖద్వారా ఆ ఏర్పాటు చేస్తే ఒక చక్కటి సందేశాన్ని బాడవాడలకూ అందించినవారౌతారు ఆలాంటి పథకాన్ని త్వరలో రూపొందిస్తారనే ఆశిద్దాము.

—(గోరా)

తెలంగాణాలోని కాలేజీల సమస్యలపరిష్కారానికికమిటీలు

జడ్చర్లలో చెన్నారెడ్డి సూచన

జడ్చర్ల, డిసెంబరు 12

తెలంగాణ విద్య శాఖామాత్యుడు డాక్టర్ చెన్నారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలను దర్శించారు, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ జి. అప్పుడస్వామి అతిథులకు స్వాగతంచేప్పారు శ్రీ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ వ్యాపారకేంద్రమైన ఈ గ్రామంలో కాలేజీని ఏర్పాటుచేసిన స్థానిక శాసన సభ్యులు కళాశాల కార్యదర్శి శ్రీ కొత్త కేశవులును, పురప్రముఖులను అభినందిస్తున్నాను. ప్రైవేటు కళాశాలలలో ప్రభుత్వ కళాశాలలలోకన్నా అత్యున్నతమంగా విద్యాబోధన జరుగుతున్నదని నాభావన. జిల్లాలోని కళాశాల నిర్వాహకులందరినీ సమావేశ పరచి సాసభూతిలో వారి సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి అందచేయటం ఎంతైనా అవసరం: ఇందునిమిత్తమై ఆయా కాలేజీ నిర్వాహకులతోపాటు జిల్లా కలెక్టరు జిల్లాపరిషత్తు అధ్యక్షులతో ఒక కమిటీనీ త్వరితంగా ఏర్పాటుచేయడం సమంజసం అని అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డితోపాటు తెలంగాణా ప్రాంతీయ సంస్థాధ్యక్షులు శ్రీ మాయప్రవాదారి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ దత్తగిరి ఖురేషీ ప్రభృతులు పాల్గొన్నారు.

సరిహద్దు సంఘటనలు

(1వ పేజీ తరువాయి)

కాల్పులు జరుగుతున్న స్థలానికివెళ్లారు లోతెచ్రాలో కాల్పులు ప్రారంభమైన తర్వాత ఉండుండి కాల్పులు జరుగుతూఉండేవి, లాతీల్లా-దుమాబారి ప్రాంతము తటా కాల్పులు ప్రారంభమైన తర్వాత అవి నిర్విరామంగా సాగుతూ ఉన్నాయి.

సేనాధికారి లేఖ

భారత తూర్పు మండల సేనాని, తూర్పు పాకిస్తాన్‌లోని తమ ప్రత్యామ్నాయ అధికారికి కవిషయంపై చర్చ జరపడానికి వెంటనే సమావేశం ఏర్పాటు చేయవలసినదిగా లేఖ వ్రాశారని శ్రీమతి మీనన్ అన్నారు

భారతసైనిక నిబంధన ప్రధానాధికారికూడా ఇప్పుడు పాకిస్తాన్ సైనిక నిబంధన ప్రధానాధికారికి ఒక సందేశం పంపుతూ "శ్రీప్రగతిని తిరగారుతున్న లాతీల్లా దుమాబారిప్రాంతంపై చర్చకు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేయాలని" కోరినట్టుకూడా శ్రీమతి మీనన్ తెలిపారు అయితే ఇంకా సమాధానం రాలేదు.

పోలీసుల స్థానే సైన్యం

"ఇండియాపై దండయాత్ర జరవడానికి పాకిస్తాన్ వేసిన ఎత్తుగడను సూచిస్తున్న ఇటీవల సంఘటనల దృష్ట్యా పరిహద్దు పోలీసులస్థానేసైన్యాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సంప్రదించిందా అని శ్రీ బెనర్జీ ప్రశ్నించారు

సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ సరిహద్దు కావలా కార్యనిర్వాహకత్వం మీద చూచిన నమ్మకం సైన్యానికి వెనకే అన్నారు. సరిహద్దు పోలీసులు పాలంలో తమ విధ్యుక్తిని ఎప్పుడుప్రవేశపెట్టాలనే విషయం నిర్ణయించ వలసినది సైన్యమేనని అన్నారు.

శ్రీ పి సి. కారువా ఇండియాపై భారీ తూర్పు దండయాత్ర జరవడమే పాకిస్తాన్ ఉద్దేశమా అని ప్రశ్నించారు.

ఈ సంఘటనలు జరిగినంత మాత్రాన పాకిస్తాన్ ఇండియాపై దండయాత్ర జరుపుతుందనడం సరికాదని అన్నారు. "ఇండియాపై దండయాత్ర జరవడం వారికి సాధ్య కాదనే నా అభిప్రాయమని ప్రధాని అన్నారు.

వివాద ప్రాంతం

ప్రస్తుత సంఘటనలు జరిగిన ప్రాంత వివాదగ్రస్తమైనదని ఆయన అన్నారు. పాకిస్తాన్ దండయాత్ర గురించి మాట్లాడడం "ఊహాగానమే" కాగలదు ఆలా మాట్లాడటం సత్యదూరమైన విషయమన్నారు.

ఇంకా ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఇటువంటి ఎత్తుగడలకు పాల్పడటం పాకిస్తాన్ కు కొత్తమీ కాదన్నారు. మనపై ఒత్తిడి చేయడానికి వారు అవలంబించే పాత వద్ధతే ఇది అన్నారు.

బుద్ధి పూర్వక చర్య

సరిహద్దులో ఉద్రిక్తతను సృష్టించడానికి ఇది పాకిస్తాన్ బుద్ధి పూర్వకంగా చేస్తున్న పనేనా, కాశ్మీర్‌లో యుద్ధ విరమణ రేఖకువాలుగుమైళ్ళ దూరంలో ఉన్న ఖపుర్ గ్రామంలో ఒక భారతీయుని కాల్చి చంపిన విషయం నిజమేనా అని చార్టర్ జి. జి. స్వెల్ అడిగారు.

దీనిని గురించి తమ వద్ద అధికార సమాచారమేమీ లేదని అన్నారు.

పాకిస్తాన్ మండి కొత్తగా ఏర్పడిన సమాచారాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వం సమితర్యలు పైకొంటున్నదని శ్రీయుతులు మణిలాలవాగ్జి ప్రశ్నకు సమాధానమిస్తూ పరిహద్దులలో ఎటువంటి సంఘటన జరిగినా ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధంగా ఉన్నామని ప్రధాని నెహ్రూ అన్నారు సేనలను సర్వసన్నద్ధంగా ఉంచామని ఆయన తెలిపారు ఎక్కడో కాల్పులు జరిగినంత మాత్రాన పరిహద్దులలోని సేనలను అక్కడక్కడ తరలించాలనే విధంగా తరలించాలనే శత్రువుల అభిమతమని, వారివలలోమనం పడరాదని ఆయన అన్నారు.

సమస్యపరిష్కారానికై ఈభాగంలో పరిహద్దును త్వరితగతిన నిర్ణయించాలని ఇండియా పత్రికలు తెచ్చినట్లు ఆయన తెలిపారు.

సరిహద్దు నిర్ణయానికై మధ్య మధ్యలో కాగాలుచేసే కార్యక్రమాన్ని ఎట్టి నిబంధనలేకుండా చేపట్టాలని పాకిస్తాన్ ప్రభుత్వానికి సూచించినట్లు ప్రధాని తెలిపారు.

సముద్రపునీటిని మంచినీరుగా మార్చే పథకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (యు ఎస్.ఐ) సముద్రపునీటిని "మాహోల్" అనే ఒక రసాయనిక పద్ధతితో పడబోసి నట్టయితే త్రాగటానికి వాడుకోవచ్చునని పేడిక్కడ విడుదల చేసిన సోవియెట్ పత్రికా ప్రకటన ఒకటి తెలుపుతున్నది.

లెనిన్ గ్రాడ్‌లోని పద్మ, లఘు పరిశ్రమల ఇన్స్టిట్యూట్‌లో రూపొందించినతటస్థ సాల్ట్ విత్ కెమికల్ ఆల్కహాల్‌తో తయారు చేస్తారు ఇది అయోనోస్‌లను విడదీయడం ద్వారా పడపోసినప్పుడు సూక్ష్మాతి సూక్ష్మమైన లవణస్ఫటికాలు కూడా నీటిమండి విడిపోతాయి.

ఆదనపు భూమిశిస్తు చట్టం: ముఖ్యమంత్రి వాదనల పరిశీలన

ఆదనపు శిస్తు చట్టం రద్దు కావాలనే ఆందోళన రాష్ట్ర వ్యాపితంగా వస్తోంది. రాజకీయ పరాభిప్రాయాలు లేకుండా కాంగ్రెసుతో సహా అన్ని పార్టీలవారు ప్రజా సంస్థలు యీచట్టం రద్దు కావాలని కోరుతున్నాయి రైతాంగం ఆర్థిక పరిస్థితులను ప్రభుత్వం గమనించడంలేదు. ఆదనపు భారాన్ని మోయగలరా లేదా అనే విషయాన్ని పరిశీలించకుండా భూమిశిస్తును విపరీతంగా పెంచడం జరిగింది. వరదాశిళాపరాలకు, రక్షణశ్రేణి

వై. వి. కృష్ణారావు

పెంపొందించుకోవడానికి అవసరమైన నిధులు సమకూర్చుకోవడానికి గాను అనేక ప్రత్యామ్నాయ మార్గాలుండగా అట్టి మార్గాలను చేపట్టకుండా సామాన్య ప్రజానీకంపైన రైతాంగంపైన దారుణమైన భారాలు మోపడం ఒక్కటే మార్గమన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించడాన్ని ప్రజానీకం ఏ మాత్రమూ ఆమోదించలేకుండా పుస్తరిది అదనపు శిస్తుచట్టం రద్దుకై గత ఏడాది బ్రహ్మాండమైన ఆందోళన జరిగింది అఖిల పక్షకార్యాచరణ సమితి ఏలుపు పందుకొని సత్యాగ్రహ పోరాటానికి అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. కైదాబాదీలో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన కారణంగా సత్యాగ్రహం కార్యాచరణంగా వాయిదా వేయబడింది.

ప్రభుత్వం విశాల ప్రజాభిప్రాయాన్ని దృష్టిలోకి తీసుకోలేదు, చట్టంలో కొద్ది మార్పులు మాత్రం చేసింది.

సవరణల తరువాత యీ అదనపు శిస్తు చట్టం ద్వారా ఏడాదికి 5.4 కోట్ల రూపాయలు అదనపు ఆదాయం ప్రభుత్వానికి లభిస్తుందని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. అదనపు భారం మంత్రి ప్రకటించిన మొత్తం కంటే హెచ్చుగానే ఉన్నదని మేము అనాడే చెప్పాము. ఈ చట్టాన్ని రద్దు చేయాలని యిటీవల అసెంబ్లీలో ప్రతి పక్షాల నాయకులందరూ కోరినప్పుడు, యీ చట్టం ద్వారా వచ్చే అదనపు ఆదాయం ఏడాదికి 2.7 కోట్లు మాత్రమేనని చెప్పడం చాలా ఆశ్చర్యంగా వున్నది. ప్రజాశిశాపరాలకు ధనం వచ్చే మార్గం చూపిస్తే, అదనపు శిస్తు చట్టాన్ని రద్దు చేయడానికి తాను సిద్ధమేనని సంజీవరెడ్డి చెప్పడం గూడా సమాత్రం సబబుగా మాలేదు, సహేతుకంగామాలేదు.

8 కోట్లకు మించిన అదనపుభారం

1954 నుంచీ వరుసగా భూమిశిస్తు సిటి తీరువాలను పెంచడం జరిగింది. 1956—57లో భూమిశిస్తు ద్వారా ప్రభుత్వానికి వచ్చింది. 7 52 కోట్లు కాగా 61—62 సంవత్సరానికి అది 11—39 కోట్లకు, 63—64సంవత్సరంలో 17 68 కోట్లకు పెరిగింది. 61—62 నాటికే భూమిశిస్తు మాటికి 75 వంతులు పెరిగింది అదనపు శిస్తుచట్టం ద్వారా యీ పెరిగిన శిస్తు బాదాపు రెట్టింపు అయింది. యీ విషయం యీ క్రింది ప్రభుత్వ లెక్కలను పరిశీలిస్తే స్పష్టమవుతోంది వివిధ సంవత్సరాలలో ప్రభుత్వ రెవెన్యూ డిమాండు, సమాన్లు ఎలావున్నాయో యీ క్రింది పట్టికద్వారా తెలుస్తుంది:

ఫసలీ	రెవిన్యూడిమాండు (లక్షలలో)	సమాలై	సమొత్తం	మొత్తండిమాండులో సమాలుశాతం
1367	1677	1260		78 శాతం
1368	1724	1204		69 8 శాతం
1369	1821	1378		75.7 శాతం
1370	1684	1125		66 8 శాతం
1371	1890	1437		76 శాతం
1372	2482	1693		68 * శాతం

1371 ఫసలీలో 18

భారతీయమహిళలపట్ల దక్షిణాఫ్రికా పోలీసుల అమానుష ప్రవర్తన

వేటకుక్కలను పైకి తరుమగా పలువురికి గాయాలు

ప్రిటోరియా డిసెంబర్ 11 (ఎ యఫ్ పి)

ఏజాతి కాజాతి వేర్వేరుగా ప్రత్యేక ప్రాంతాలలోనే నివసించాలని నిర్దేశించే శాసనంపట్ల నిరసనగా వెర్వోర్డ్ ప్రభుత్వ ప్రధాన కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపి. వినతి, శాన్ని సమర్పించాలనే సంకల్పంతో వచ్చిన 800 మంది భారతీయమహిళలను చెదరగొట్టేందుకై వేటకుక్కలను పురికొల్పి దక్షిణాఫ్రికా పోలీసులు విరుచుకుపడ్డ అమానుష సంఘటనలో పెక్కుమంది మహిళలు గాయపడడం వారు ధరించిన చీరెలు పేలికలుగా చినిగిపోవడం సంభవించింది.

వెర్వోర్డ్ ప్రభుత్వం అమలు జరుపుతున్న "గ్రూప్ ఏరియాలచట్టం" ప్రకారంగా పెక్కుమంది భారతీయులు తమ జీవనోపాధులను కోల్పోయి ప్రస్తుత నివాసగృహాలను విడవాలి" ప్రత్యేకంగా రిజర్వుచేసిన" ప్రాంతాలకు వెళ్ళి నివసించవలసి వస్తుంది

"ఇండియన్ కౌన్సిల్" ఏర్పాటుపై చర్చలు జరుగుతున్న సందర్భంగా తమ నిరసన తెలిపేనిమిత్తం ట్రాన్స్‌వాల్ రాష్ట్రం వివిధ ప్రాంతాలనుండి భారతీయ మహిళలు నిన్న ప్రిటోరియాకు వచ్చారు

ప్రభుత్వచట్టం రిక్యా రిజర్వేషన్లలో నివసించే భారతీయుల వ్యవహారాల నిర్వహణకై "ఇండియన్ కౌన్సిల్" అనే పేరిట ప్రభుత్వం తమకు ఇష్టులైన కొందరితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని యత్నిస్తున్నది అందుకోసమే ప్రిటోరియాలో ఈ చర్చలు జరుగుతున్నాయి.

రైతులకు ఆయిల్ ఇంజన్లు సరఫరా చేసేఏర్పాటు కుస్వస్తి

అసెంబ్లీలో కాల్ అటెన్షన్ తీర్మానంపై మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 11

రైతులకు ఆయిలింజన్లను అద్దెకు యిచ్చే పథకాన్ని మూసివేయడానికి, యీ పథకంలో పనిచేస్తున్న 128 మంది ఆయిల్ యింజన్ డ్రైవర్లను తొలగించటానికి ప్రభుత్వం నిర్ణయించిందని, వ్యవసాయమంత్రి అసెంబ్లీలో నేడు తెలియజేశారు శ్రీ వేమయ్య మరికొందరు. ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ప్రవేశపెట్టిన ఒక తీర్మానంపై ప్రసంగిస్తూ మంత్రి పై విషయాన్ని తెలియజేశారు.

కొంతమంది డ్రైవర్ల భాధేలను యిదివరకే రద్దుచేశారని తొలగించిన డ్రైవర్లను తెలంగాణాప్రాంతంలో ట్రాక్టర్ డ్రైవర్లుగా నియమించారని మంత్రి చెప్పారు.

ఉద్యోగాలనుంచి తొలగించబడిన యింజన్ డ్రైవర్లను, యితర శాఖలలో భాధేలు సర్దుబాటుచేయడం కుదిరినప్పుడు, వీరికి ప్రాధాన్యత యిచ్చి ఉద్యోగాలలో తీసుకోవలసిందిగా ఆజ్ఞలు జారీచేశామనికూడా మంత్రి చెప్పారు

ఈ పథకంవల్ల ప్రతిసంవత్సరం ప్రభుత్వానికి నష్టం సంభవి చటంవల్ల యీ నిర్ణయంతీసుకున్నాం ఈ ఆయిల్ యింజన్లను అద్దెకొనుగోలు పద్ధతి మీద విక్రయించామని మంత్రిచెప్పారు

భూదానోద్యమంపై 25న బి.బి.సి. ప్రసారం

లండన్, డిసెంబర్ 11

42వ క్రిస్మస్ రోజున కామన్ వెల్త్‌ను పరిచయం చేయబోతూన్న డిసెంబర్ 25 9-15 నిమిషాలకి ఎనిమిదింటికి ఆదార్య వినోబాభావే-భూదానోద్యమం కథను బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రసారం చేస్తుంది దానశీలము ప్రాతిపదికపై "బహుమతుల పట్ట" అనే శీర్షికను రూపొందించారు ఈ కార్యక్రమమును భూదానోద్యమ కార్యక్రమంలో పాలుపంచుకున్న కథను శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వివరించుతారు భూదానోద్యమం 1951 లో ప్రారంభమైన సంగతి తెలిసినదే.

ఈ బి బి సి ప్రత్యేక కార్యక్రమమునకు కామన్ వెల్త్‌లోని 37 రేడియో సంస్థలు సహాయపడినవి మోహనోద్యమ కథతోపాటు పాకిస్థాన్‌లోని ఉద్ఘాటనమూ, ఘనా ప్రార్థనలూ, ఫిజీ తాలూకు కథ ఒకటి ఆస్ట్రేలియా మాల్టాల కథలుకూడా ప్రసారమౌతవి

హెచ్.స్వామినాథన్ రూపొందించినారు ఈ కార్యక్రమమును ప్రసిద్ధికారు ఉంపర్లోరా రాబ్సన్ చెబుతారు కథలను 25వ నాడు రాత్రి ఎనిమిదిటికి 16 56 19 66 19. 41 24 80 31 32 మీటర్లలో వినవచ్చు ఈ ప్రసారములను

మలేరియా పరిశోధనకు శక్తివంతమైన సూక్ష్మదర్శిని

లండన్ డిసెంబర్ 11

లివర్ పూల్ విశ్వవిద్యాలయ శాఖలు ట్రాపికల్ మెడిసన్ స్కూల్‌కు ఇప్పుడు లభించిన ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ సహాయంతో మలేరియా వంటి ఉష్ణదేశాల వ్యాధులను గురించి అదివరకటి కంటె ఎక్కువగా పరిశోధనలు చేయడం సాధ్యపడుతుంది లివర్ పూల్ విశ్వవిద్యాలయానికి బహుమతిగా యీ సూక్ష్మదర్శినిని బ్రిటిష్ వైద్య పరిశోధన మండలి ఇచ్చినది ఇట్టి బహుమతులను బ్రిటన్‌లోని ఇతర విశ్వవిద్యాలయములకు కూడా ఇస్తున్నది వైద్య పరిశోధనల మండలి స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేటి విద్యార్థులు ఉపయోగించుతారు ఈ సూక్ష్మదర్శినిని అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ తయారుచేసిన ఈ సూక్ష్మదర్శిని ఖరీదు సుమారు 14,000 లకంటే ఎక్కువే ఉంటుంది ఒక వస్తువును 1,00,000 రెట్లు పెద్దదిచేసి చూపించుతుంది.

తూర్పు జర్మనీకి అమెరికా గోధుమల విక్రయం

వాషింగ్‌టన్, డిసెంబర్ 11 (రాయిటర్)

తూర్పు జర్మనీ 32 లక్షల డాలర్ల విలువగల గోధుమల విక్రయించటానికి అమెరికా వాణిజ్యశాఖ లైసెన్సును మంజూరు చేసింది

కమ్యూనిస్టు దేశాలకు విక్రయించటానికి, వాణిజ్య శాఖ అనుమతించిన గోధుమలలో ఎక్కువ భాగం హంగెరికి వెళ్ళాయి.

విజయలక్ష్మి చక్కెర మిల్లుకు చెరకుగడ సరఫరాస్థితిపై సర్వే

అసెంబ్లీలో మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 11

విజయలక్ష్మి పంచదార మిలుకు చెరుకు లభిస్తుందా అనే విషయంపై తణుకు చుట్టుపట్ల చెరుకు పండించే గ్రామాలలో సర్వే చేయవలసిందిగా తణుకులోని చెరుకు ఇన్‌స్పెక్టరుకు ఆదేశాలు పంపినామని శ్రీ పింగళి సత్యనారాయణ మరికొందరు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ప్రవేశపెట్టిన తీర్మానంపై సమాధానమిస్తూ. వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి చెప్పారు

పంచదారమిలు పరిపాలకులను కూడా నివేదిక పంపవలసిందిగా కోరామని యీ నివేదిక అందినవెంటనే మిల్లుకు చెరుకు సరఫరా చేయ్యడానికి చెరుకు కమీషనర్ గారు చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు ఈ మిల్లు యాజమాన్యాన్ని త్యాగరాజు ధర్మకర్తృత్వ మం ఇతవలనే తీసుకుంది అరు పరిశ్రమలను చిమిలు మూసివేశారు ఈ పంచదారమిల్లులో మిలును తిరిగి తెరవాలనే తమ ఉద్దేశాన్ని మిల్లు యజమానులు తెలియచేసినప్పటికీ చెరుకు కమీషనర్, పంచదార ఫ్యాక్టరీలకు మండలాలను కేటాయించారని ఆయన చెప్పారు

నిరాయుధీకరణ సభలో బిటిష్ ప్రతినిధి వర్తానికి బట్లర్ ఆధ్వర్యం

లండన్ డిసెంబర్ 11

వచ్చేసెల జెనీవాలో పునఃప్రారంభం కానున్న నిరాయుధీకరణ చర్చలలో బ్రిటిష్ ప్రతినిధిగా కార్యక్రమాన్ని విదేశాంగమంత్రి శ్రీ ఆర్ ఎ బట్లర్ నిర్వహిస్తారు అయితే బ్రిటిష్ ప్రతినిధి వర్తానికి అయన స్వయం గా నాయకత్వం వహించవలసిన అవసరం మాత్రం లేదని ప్రధాని హెల్యామ్ ప్రతినిధి ఒకరు నిన్న తెలిపారు

విదేశాంగ మంత్రుల స్థాయి ఈ చర్చలు జరుగుతాయని భావిస్తున్నట్టు ప్రధాని హెల్యామ్ పార్లమెంటులో చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా ప్రతినిధి పై విధంగా సమాధానమిచ్చారు

జెనీవా మహాసభ వచ్చేనెల 21వ తేదీన పునఃప్రారంభ కావలసి ఉన్నది

పామర్రులో శ్రీ గొట్టిపాటి 66 జన్మదినోత్సవం

పామర్రు, డిసెంబర్ 11

భారతీసమితి ఆధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో ఇటీవల శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య 66వ జన్మదినోత్సవం జరిగింది శ్రీ కోగంటి దుర్గామల్లి కార్జునరావు సభకు అధ్యక్షత వహించారు

శ్రీయుతులు టి. వీరాంజనేయులు, లాగంటి కరభయ్య శ్రీ బ్రహ్మయ్య దేశసేవను గొనియాడారు.

సమితి సంస్థలలో ఆసియా, ఆఫ్రికా రాజ్యాల ప్రాతినిధ్య విస్తరణకు రష్యా వైముఖ్యం

వ్యాపారాజ్యసమితి, డిసెంబర్ 11 (రాయిటర్)

భద్రతామండలి ఆర్థిక సాంఘిక మండలులలో ఆసియా ఆఫ్రికా దేశాల ప్రతినిధుల సంఖ్యను అధికంచేసే విషయంపై అంగీకారం కుదరగలదని ఆ రాజ్యాలు పెట్టుకొన్న ఆశలను రష్యా నిన్న వమ్ము చేసింది

వ్యాపారాజ్య సమితిలో కమ్యూనిస్టు దేశాలు ప్రాతినిధ్యం కల్పించేవరకూ ప్రాతినిధ్య విషయంలో ఎటువంటి మార్పులనూ తమ ప్రభుత్వం ఆమోదించజాలదని సోవియెట్ ప్రతినిధివర్గ వాయకులు నికోలయేవ్ పిడబెంకో ప్రత్యేక రాజకీయ సంఘ సమావేశంలో ప్రకటించారు మాస్కో, పెకింగ్‌లమధ్య మంతనాలు జరిగిన అనంతరమే అయన ప్రకటించారు.

ఎన్ సి సి డైరెక్టర్ జనరల్ లయోలా కాలేజి సందర్శన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 11

యన్ సి సి డైరెక్టర్ జనరల్, మేజర్ జనరల్ పిలేంద్రసింగ్ స్థానిక ఆంధ్రా లయోలా కళాశాలను సందర్శించారు కళాశాల యన్ సి సి దళం సమర్పించిన గౌరవవందనాన్ని శ్రీ సింగ్ స్వీకరించారు

శ్రీ సింగ్ గత రెండు రోజులనుంచి ఆంధ్ర రాష్ట్రంలో పర్యటిస్తున్నారు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో, యన్ సి సి వారు సింయుక్త దళాన్ని అయన తనఖీ చేశారు.

కొలపాక మధుసూదన రావుకు సన్మానం

ఖమ్మం, డిసెంబర్ 11

ప్రభుస్వామ్యం జయతంచింది. యిది ప్రజాస్వామ్యయుగం దేశ సంస్కృతికి చిహ్నమైన కవులను కళాకారులను యీ యుగంలో ప్రజలే గౌరవిచుకొంటారు" అని యిటీవల యిక్కడ శ్రీ జ్ఞాన విద్యుత్ ప్రణయాహిన్యాంధ, భాషా నిలయంలో జరిగిన, కవి, రచయిత, శ్రీ కొలపాక మధుసూదనరావు సన్మాన సభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు

ఈ సభకు సర్వదేవభట్ల విశ్వనాథం అడ్వొకేట్ అధ్యక్షులు డాక్టరు యస్. వి సీతారామారావు సభప్రారంభించారు. ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ మాదిరాజు లక్ష్మీనరసింహారావు సన్మాన పత్రము చదివి కవికి కాశ్మీర శాలువ, నూటపదారు రూపాయలు బహుకరించారు

డాక్టరు రాధాకృష్ణమూర్తి, శ్రీ కిరాలాల్ మోరియా, సాహిత్య భూషణ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు శ్రీ వి శీతారామయ్య, శ్రీ సికందర్ మొహసిన్, శ్రీ, కరాచి అప్పారావు శ్రీ కవిరాజమూర్తి శ్రీ వి యస్ యస్ గుప్త మొదలగువారు కవిని ప్రశంసిస్తూ మాట్లాడారు శ్రీ యర్రగుంట విశ్వనాథగుప్త విద్యాశేఖర దిటకుడు భాస్కరరాజులు స్వరచిత సద్యములు చదివారు

శ్రీ మధుసూదనరావు తమకు జరిగిన సన్మానానికి సమయంగా కృతజ్ఞతలు తెలిపారు తరువాత స్త్రీయ కవితాగానం చేశారు, కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.

సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలపై లోక్ సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ డిసెంబర్ 11 (పి టి ఐ)

సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలపై. దీనితో సంబంధంకల ఇతర విషయాలపై లోక్ సభలో నేడు హోమ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రశ్నల వర్షాన్ని ఎదుర్కోవలసి వచ్చింది

ఈ విషయాన్ని ప్రస్తావనకు తెచ్చిన శ్రీ ఎస్ ఎన్ ద్వివేది ఇండియన్ మైన్స్ బ్యూరో డైరెక్టర్ శ్రీ దివాన్ ఇంటిని సోదా చేశారా అతన్ని పూర్వం శ్రీ కె డి మాలవీయ తరంగిక కార్యదర్శిగా ఉన్న శ్రీ ఆర్ డి గుప్త ఇంటిని వ్యయగా శ్రీ మాలవీయ ఇంటి కూడా సోదా చేశారా తెలుసుకోగోరారు

ఈ సోదాలో సిరాజుద్దీన్ కంపెనీ కాగితాలు పుస్తకాలలో ప్రాసి ఉన్నటువంటి సమాచారం శ్రీ దివాన్ వద్ద బయటపడినదా. దానిని శ్రీ దివాన్ శ్రీమతి మాలవీయ వాడకుంటున్నారన్న మాట నిజమేనా శ్రీ ద్వివేది తెలుసుకోగోరారు "సాక్ష్యం ఉన్నతర్వాత దా" శ్రీ దివాన్‌ను సస్పెండ్ చేయలేదు అనికూడా శ్రీ ద్వివేది అడిగారు

హోంమంత్రి సమాధానమిస్తూ శ్రీ హజార్నవీస్ శ్రీ ద్వివేదికి తనకి సోదాలవిషయం తెలీదు తెలియదని చెబుతుండగా హోమ్‌మంత్రి దాన్ జోక్యం చేసుకొని తమకు తెలిసిన తరకు ఒక సోదామాత్రం జరిగిందని చెప్పారు

శ్రీ దివాన్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని శ్రీ హజార్నవీస్ శ్రీ ద్వివేదికి చెప్పారు

శ్రీ ద్వివేది మరి ముగ్గురు అధికారుల గురించికూడా ప్రస్తావించారు

కేంద్రానికి ఈ విషయంలో సంబంధం ఉన్నదని, సమస్య సమాచారం దానికి అందుతున్నదని తగుచర్యలు గైకొనబడగలవని అన్నారు

శ్రీ ఎస్ జి. రంగా ఐ ఎ ఎస్ అధికారులను కేంద్రప్రభుత్వమే సస్పెండ్ చేయాలికాని రాష్ట్రప్రభుత్వం సస్పెండ్ చేయజాలదంటూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును గురించి ప్రస్తావిస్తూ ఆ ఐ ఎ ఎస్ అధికారి పేరం చేశాడని స్పష్టమైన సాక్ష్యం దొరికినప్పుడు కేంద్రం ఎందుకు చర్య గైకొనలేదనీ అడిగారు

క్రిమినల్ చర్యలకు పంపబడించినంతవరకు దీనిపై ప్రత్యేక పోలీసుసంస్థ దర్యాప్తు జరుపుతున్నదీ వారే ప్రాసిక్యూట్ చేస్తారని శ్రీ హజార్నవీస్ అన్నారు ఇక సస్పెన్షన్ విషయంలో అనక్తి ప్రత్యేక కేడర్‌కు చెందినవారైతే రాష్ట్రం నుండి అభ్యర్థనలు రావాలి లేదా ఆయనకు వ్యతిరేకంగా చర్య గైకోవచ్చునని కేంద్రమే సూచి చవచ్చు

శ్రీ మహావీర్ త్యాగి మంత్రి సమాధానం తమకు అశ్చర్యాన్ని కలిగించిందన్నారు ప్రాసిక్యూషన్ జరుగుతున్న కేసులలో అధికారులను సస్పెండ్ చేయకుండా హోమ్ శాఖలో అశాంతిమా అని ఆయన ప్రశ్నించారు

శ్రీ హజార్నవీస్ అదేమీలేదు. అధికారిని సస్పెండ్ చేయవలసినదే అయితే ఎవరుచేయాలనేదే ప్రశ్న

సమాధానమిస్తూ శ్రీ నందా కమ పెట్టబానికి ఆధారంఉన్నదా అనే విషయంలో నిమ్మకిలు కుదిరించుకోడానికి వీలుగా ఆ సమయంలో దర్యాప్తు జరుగుతూ ఉంటుందని అన్నారు. కేసు పెట్టదగిన సమయంరాగానే లేదా అంతకు ముందుకూడా కేసు సక్రమంగా నడవడానికి అవసరమని భావించినట్టయితే సస్పెండ్ చేయడం తప్పకుండా జరగగలదని అన్నారు.

ఎస్టిమేట్ ఎస్. ఆర్. దాస్ తమ నివేదికలో శ్రీ మాలవీయతో, లేదా ఆరిస్సా మాజీ ముఖ్యమంత్రితో అధికారింగా కాని, ఇతర విధానాలకు సంబంధాలుకల వ్యక్తుల కార్యకలాపాల గురించి ప్రస్తావించారా అని శ్రీ హనీ. ఏ రామతీర్థ ప్రశ్నించారు ఈ అధికారులపై ఎవరూ ఆరణ జరపడానికి ప్రభుత్వం ప్రత్యేకకోర్టు నియామకానికి యోచిస్తున్నదా?

డిప్యూటీ స్పీకర్ ఈ ప్రశ్న ప్రస్తుత పరిస్థితి నుండి ఉదయించినదికాదు.

శ్రీ నందా కూడా నోటీసు ఇవ్వవలసినదిగా కోరారు

అంతకుముందు సాజార్నవీస్ శ్రీ ద్వివేదికి సమాధానమిస్తూ అడాయపు పన్ను శాఖకు చెందిన ఒక అధికారి పై 1947 సంవత్సరపు లంచగొండితన నిర్మూలన చట్ట సెక్షన్ 5 (2).5 (1) (సి). (డి). ప్రకారం కోడ 16వ సెషన్ క్రింద కోర్టులో కేసుదాఖలు చేయడం జరిగిందన్నారు పూర్వంగనులు ఇంధనం శాఖ మంత్రికి అంతరంగిక కార్యదర్శిగాను తర్వాత చమురు సహజవాయువుల గమిషనర్‌లో ఉపకార్యదర్శిగాపనిని చేసిన పరో అధికారం (నయ్యర్) పై కూడా కోర్టులో కేసు దాఖలు చేయడం జరిగిందన్నారు ఈ ఇద్దరు అధికారులతోపాటు మహమ్మద్ సిరాజుద్దీన్. అయన బంధువులపై కూడా కేసులు పెట్టడం జరిగింది.

ఈ అనధికారులిద్దరూ సస్పెన్షన్‌లో ఉన్నారు. శాఖద్వారా వారిపై చర్య లేవి గైకొనడంలేదు.

హుజూరాబాద్‌లో స్కూలు దినోత్సవం

హుజూరాబాద్ డిసెంబర్ 11

హుజూరాబాద్ జిల్లా పరిషత్ హైస్కూలులో పాఠశాల దినోత్సవం జరుపబడినది జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ విజయ రంగారావు మాతా విజ్ఞాన శాస్త్ర భవనానికి ప్రారంభోత్సవం జరిపారు శ్రీ పి నర్సింగరావు అధ్యక్షత వహించారు ప్రధానోపాధ్యాయుల స్వాగత వాత మన్పణతో శ్రీ టి వెంకటయ్య పాఠశాల నివేదికా సమర్పణలో నిలిపారు భవనం

శ్రీ విజయరంగారావుమాట్లాడుతూ విద్యాశాఖ ఉద్యోగదృష్టితోకాక విజ్ఞాన దృష్టితో చదివాలని హెచ్ ఎస్ సి పరీక్ష ఫలితాలు శాత అభివృద్ధి పొందాలని, విజ్ఞాన శాస్త్రంలో శ్రద్ధ గైకొని దేశాన్ని వ్యవసాయపరంగా సాంకేతికంగా అభివృద్ధి పొందించాలని కోరారు శ్రీ కాళోజీ నారాయణరావు ప్రసంగిస్తూ తాను ప్రజాకవి వాదినని ప్రభుత్వ పథన నత్తురుపుగా రక్షణ జరగాలని, నేటి విద్యార్థులు రేపటి పౌరులు కాదు రేపటి పౌరులు పౌర ధర్మం ఇప్పటికి ఈ టుందని అన్నారు పశులు నాయకుడు, విద్యార్థి, కవి తాను పౌరుడనని మరువరాదని అయన చెప్పారు ప్రజా రాజ్యం ఎట్లుండాలనే విషయంపై స్వంతం గేయాలు వినిపించారు అధికార అనధి కార్యవర ప్రముఖులు అనేకులు సభకు వచ్చారు

విచిత్ర, వేషధారణ బహుమతి ప్రదానోత్సవం అనంతరం విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ జి లింగయ్య కృతజ్ఞతా వందనాలతో సభ ముగిసినది రాత్రి సాంస్కృతిక పాటలాలు రెండు ప్రదర్శించారు

వికారాబాద్‌లో గ్రామలక్ష్మి శిక్షణశిబిరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వికారాబాద్, డిసెంబర్ 11

కొత్త పంచాయతీ బిలు అమలులోకి వచ్చినప్పటినుంచి, పంచాయతీలలో స్త్రీలకు ప్రత్యేకస్థానాలు కేటాయిస్తామని, ప్రణాళికలు, పంచాయతీరాజ్ మంత్రి శ్రీ యమ్ చెన్నారెడ్డి, గ్రామలక్ష్మి శిక్షణ ముగింపు ఉత్సవంలో ప్రసంగిస్తూ అన్నారు 14రోజులపాటు జరిగిన యీ శిక్షణశిబిరానికి దేవాదాయమంత్రి శ్రీమతి సదాలక్ష్మి ప్రారంభోత్సవం చేశారు

వికారాబాద్ సంఘాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ముద్దా విరమల్లప్ప అతిథులకు, స్వాగతంచెప్పారు

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ భోజరెడ్డి అధ్యక్షత వహించారు శ్రీమతి సంగీలక్ష్మీరాయ్. శ్రీ ఎ రామస్వామి ప్రసంగించారు.

మహిళా సంఘమ సభాధ్యక్షురాలు కుమారి ఎక్కుంబాయి వందన సమర్పణ చేశారు.

నిజామాబాద్ పట్టణంలో కలరా వల్ల ముగ్గురి మృతి

నిజామాబాద్, డిసెంబర్ 11

నిజామాబాద్, పట్టణంలో కలరా వ్యాధి తీవ్రంగా వ్యాపించినది. ఈ నెల 7వ తేదీన స్థానిక సివిల్ హాస్పిటల్‌లో ఈ వ్యాధికి గురి అయిన ఒక వ్యక్తిని చంపారు. ఇప్పటికి ఎడుగురు ఈ వ్యాధికి గురి అయినారు. అందులో ముగురు మరణించారు

సుభాంగ్ వాడ, హామాల్ వాడి ఈ రెండు వాడలలో వ్యాధి తీవ్రంగా ఉన్నదని పేద ప్రజానీకంఉండే ఈ వాడలలో ఆరోగ్య సౌకర్యాలు లేవి లవు

బాస్వాడ, మద్దూర్ నుండి వచ్చిన వార్త ప్రకారం పెక్కు గ్రామాలలో కలరా వ్యాపించి ఉన్నట్టు తెలుస్తున్నది (స్వ వి)

మదరసె దీనియాత్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 11

మదరసె దీనియాత్ జామె మసీదు వార్షికోత్సవం, బహుమతి ప్రదానోత్సవం గత శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీ యమ్ లతీఫ్ హుసేన్ అధ్యక్షతన జరిగింది

మాస్టర్ ఇంతియాజ్ (శ్రీ షెరిఫ్, ఐ హుసేన్ అహమద్ సమీలను స్వాగతం చెప్పారు.

పట్టణ జిల్లా మున్సిఫ్ శ్రీ ఎ సిద్దిక్ బాలురకు బహుమతులు పంపిణీ చేశారు.

పసిఫిక్ టెలిఫోన్ మార్గానికై బ్రిటిష్ సంస్థ పరికరాల సరఫరా

లండన్, డిసెంబర్ 11

డిసెంబర్ 2వ తేదీ రాత్రి రాడియో ప్రారంభోత్సవం చేసిన కామన్ వెల్త్ పసిఫిక్ టెలిఫోన్ మార్గం నిర్మాణమునకు సుమారు రు 35 లక్షలు చెసే పరికరములను డిసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ సప్లయ్ చేసినది

ఆస్ట్రేలియా న్యూజిలాండ్ కెనడా, ఫిజి హవాయిలలో ఈ టెలిఫోన్ మార్గము కేంద్రములలో అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ సప్లయ్ చేసిన పరికరములున్నవి కామన్ వెల్త్ టెలిఫోన్ మార్గములో రెండవదశ అయిన పసిఫిక్ కేబుల్ మార్గము బ్రిటన్ కెనడాలను ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతో కలుపుతున్నది

టెలిఫోన్ టెలిగ్రాఫ్ ఫోటో టెలిగ్రాఫ్ టెలిటైప్ బ్రాడ్‌కాస్ట్‌లకు మాత్రమే కాక వాణిజ్య సంస్థల ఉపయోగానికి కూడా సౌకర్యములున్నవి ఈమార్గములో.

సెన్సుబోధన పద్ధతులపై పరిశీలనకు సమావేశం ప్రారంభం

లండన్ డిసెంబర్ 11

పాఠశాలల్లో సెన్సు బోధన పద్ధతులపై పరిశీలన నిమిత్తం సింహళంలో కామన్ వెల్త్ సమావేశం నిన్న ప్రారంభమైనది ఇది రెండు వారాలపాటుజరుగుతుంది ఈ సమావేశానికి కామన్ వెల్త్ అతిథి మండ సుమారు 100 మంది విద్యావేత్తలూ శాస్త్రవేత్తలూవచ్చారు 1962 జనవరిలో న్యూఢిల్లీలో జరిగిన కామన్ వెల్త్ విద్యాసమావేశ సిఫార్సు ప్రకారం పెరడెనియాలోని విశ్వవిద్యాలయంలో జరుగుతున్నది. ఈ సమావేశము-కామన్ వెల్త్ విద్యా వ్యవహారాల సంఘము ఏర్పాటు చేసింది.

నగరంలోకి చౌకడిపోల సంఖ్య హెచ్చించే సంకల్పం లేదు

అసెంబ్లీలో మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 11

నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనికి చౌక డిపోలను అదనంగా ఏర్పాటుచేసే సంకల్పంలేదని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి నేడు అసెంబ్లీలో తెలిపారు.

అధిక ధరలవల్ల ఎలకొన్న ఇబ్బందులను తొలగించే నిమిత్తం ఆహారధాన్యాలను సరిసమైన ధరలకు అమ్మడానికి అంట నగరాలలోని నిరుద్యోగ దారుల సహకార సంఘాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినదని శ్రీయుతులు కె. సీతయ్యగుప్త, బి. రామ్‌దేవ్ ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి తెలిపారు

చౌక డిపోలు జరిపిన వ్యాపారం తక్కువగా ఉన్నట్టు తనిఖీ నివేదికలవల్ల తేలనందువల్ల కార్పొరేషన్ క్రింద ఉన్న 58 డిపోలను గత మే నెలలో 41కి తగ్గించినట్టు ఆయన తెలిపారు. ఈ సంఖ్యను పునరుద్ధరించే సంకల్పం లేదని ఆయన అన్నారు

నిత్య డి సౌకర్యంతో చౌక డిపోల వ్యాపారం తగ్గింపు ధరలకు అమ్మకం చేసే నిమిత్తం ఆహార ధాన్యాలను సేకరించే సంకల్పం లేదని శ్రీ టి బాలకిష్టయ్య (కాం) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. దీని కోసమే ఆహారధాన్యాలను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసింది ఏ శ్చిమ బెంగాల్, తదితర కొరత రాష్ట్రాలకు సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆహార ధాన్యాలను సేకరించింది,

చిత్తూరు, అనంతపూర్, వరంగల్ మొదలైన ప్రాంతాలలో చౌక డిపోల సంఖ్య అధికం చేయడానికి ప్రభుత్వం అనుమతించినదని శ్రీ సి డి. నాయుడు ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు,

మహారాష్ట్రానికి ప్రయోజనాలు భాషా ప్రాతిపదికపై 13వేల టన్నుల బంగారులో గనియాన్ని రాష్ట్రం నుండి తగుమతి చేయడానికి కేంద్ర అనుమతించినదల ఇంత వరకూ 7వేల టన్నులు సరఫరా అయినదని ధర కూడా గిట్టుబాటుగానే ఉన్నదనీ మంత్రి తెలిపారు.

పామర్రు భారతి సమితి 18వ వార్షికోత్సవం

గుడివాడ, డిసెంబర్ 11

పామర్రు భారతసమితి 18వ వార్షికోత్సవం గుడివాడలో ఈ నెల 8వ తేదీన జరిగింది. కృష్ణాజిల్లా జనసంఘ అధ్యక్షులు శ్రీ పెయ్యేటి వెంకట్రావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వెన్నెలకంటి వెంకట్రామయ్య ప్రార్థన చేశారు

శ్రీయుతులు జి జాషువా, శ్రీరాం వీరభద్రబ్రహ్మకవి, తుమ్మలసీతారామమూర్తి కొత్త భావయ్య చౌదరి, మదపర్తి ఉపేంద్రశర్మ, దేవరకొండ చిన్నికృష్ణశర్మ, చివుకుల అప్పయ్యశాస్త్రి జి జే. శామ్యుయేలు, లక్కరాజు మల్లికార్జునుడు, గొట్టిపాటి వెంకటబ్రహ్మయ్య కేశవ తిరిస్వామి, అల్లగడ్డ అప్పయ్య రావూరి దొరస్వామి, గొట్టిపాటి బ్రహ్మయ్య,తల్లావర్జులశివశంకరస్వామి కే. గోపాలకృష్ణారావు ప్రభృతులు పంపినసందేశాలను ఎలిపా చదివారు

భారతీ సమితి ప్రధానకార్యదర్శి కోగంటి దుర్గామల్లి కార్జునరావు నివేదికను చదివినారు శ్రీ యుతులు కాటూరి వెంకటేశ్వరరావు అల్లూరి సత్యనారాయణరాజు, ఏకఅంజనేయులు వరదరి వెంకటరత్నం డాక్టరు ముదునూరి గురురాజుల అస్తమయంపట్ల సంతాపంప్రకటించారు. 40 సంవత్సరాలనుంచి నిరంతరం భాషాసేవచేస్తున్న శ్రీ బంగారుతమ్మయ్యగారి గౌరవవేతనం ఇవ్వడానికి ఇటీవల ఉత్తర్వు పంపించినందులకు కేంద్రప్రభుత్వానికి సభ కృతజ్ఞత చేసింది రాష్ట్రంలో భాషాసేవకు అందరికీ తగినరీతిగా గౌరవవేతనం ఇవ్వాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములను ఈసభ కోరింది,

శ్రీ కోడూరు శ్రీరాములు ప్రశంసాపద్యాలను చదివారు శ్రీయుతులు యన్ వెంకటాచార్యులు, యల్లంరాజు విజయరామయ్యగుడిపాటి వెంకటేశ్వర శర్మపి రామమూర్తి బుర్రాసిత్యనారాయణ మంచిరాజు కృష్ణశర్మ భారతీయ సమితిని శ్రీదుర్గామల్లి కార్జునరావు గారిని ప్రశంసించారు శ్రీ కలపూడి శ్రీశైలం కావ్యగానం చేసారు

నూతన సంవత్సరాదికి జూపూడి వెంకట నర్సయ్యగారి అధ్యక్షులుగా శ్రీరాం వీరబ్రహ్మకవిని ఉపాధ్యక్షులుగా కోగంటి దుర్గామల్లికార్జునరావు కార్యదర్శి కోశాధ్యక్షులుగా వాకాటి పెంచలరెడ్డిని సహాయ కార్యదర్శిగా షేక్ బాబావలి కవి, చలసాని అప్పనార

ఆర్థికాభివృద్ధి ప్రధాన సూత్రాలపై సిలోన్ హైకమిషనర్ వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 11 (పి.టి.ఐ.)

ఆర్థికాభివృద్ధికి అవశ్యకమైన మూడు ప్రధాన అంశములు— విజ్ఞానము, సమర్థత, పెట్టుబడి ఒకదేశంలో నెలకొని ఉన్న స్థాయిపైన, ఆ దేశపు పురోభివృద్ధి ఆధారపడి ఉంటుందని, భారత దేశంలోని సిలోన్ హైకమిషనర్ శ్రీ అమరసిరి ఫీయిర్వాళ్ళ ఇక్కడ చెప్పారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్ సంస్థలో హైకమిషనర్ ఆర్థికాభివృద్ధి విధానంలోని సమస్యలను గురించి ఉపన్యసించారు. ఆర్థికంగా వెనుకబడిన దేశాలలో ఆర్థికాభివృద్ధికి అవశ్యకమైన ప్రధానావసరములన్నీ సమకూర్చటంలోనే ఎక్కువ సమస్యలు ఉత్పన్నమౌతున్నవని ఆయన చెప్పారు.

ఆర్థికాభివృద్ధికి అత్యంత ప్రధానమైన పొంతికేక నైపుణ్యమును కలిగి ఉండటమే జ్ఞానమని ఆయన నిర్వచించారు. సంకేతము, ప్రయోజనాత్మకము అన్న వృద్ధికి రవాణా, విద్యుచ్ఛక్తి, ఆరోగ్యము, విద్యావకాశములు అవసరం పెట్టుబడి విషయంలో విదేశ సహాయం ముఖ్యమని ప్రధానమైన అంశం.

పెద్ద దేశములు, అంతర్జాతీయ సంస్థలు అందిస్తున్న అధిక సహాయానికి, భారత దేశం గమ దేశమైన సిలోన్ ప్రత్యేకంగా కృతజ్ఞతను కలిగి వుండాలని ఆయన చెప్పారు. విదేశ సహాయం లభిస్తున్న విధానంలో కొన్ని లోపాలు ఉన్నవని ఆయన అన్నారు.

ఈ సహాయ కార్యక్రమములు పటిష్టంగా విశదించటానికి పైన పేర్కొనిన లోపములను తొలగించటం అవసరం. పెద్ద ప్రాజెక్టు పెట్టుబడి క్రింద విదేశ సహాయం ఎక్కువగా లభిస్తుంది. ఈ విధానాన్ని అనుసరించి, అట్టి విదేశ సహాయాన్ని పొందే దేశంకూడా ఎక్కువ మొత్తములను పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. సిలోన్ వంటి ఒక చిన్న దేశానికి ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన సొమ్ములో 80 శాతం మాత్రం విదేశ సహాయం రూపంలో లభిస్తే మిగిలిన సొమ్మును ఆదేశమే సేకరించవలసి వస్తుంది. దీనిలోని లోపాన్ని నివారించాలి. ప్రపంచ బ్యాంకు ఇతర అంతర్జాతీయ సంస్థలు ఇట్టి రుణాలపైన కూపన్ రేట్టు రేట్లు ప్రకారం వడ్డీని వసూలు చేయటం మరొక అవరోధం. ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రథమ దశ నుండి మాటికి 6 శాతం వరకు పెరుగుతుంటాయి. ఇది ఆసాధ్య పరిస్థితికి కష్టములను తొలగించటానికి స్వల్పకాలిక రుణములు తెస్తగా తీర్చడగలవు. ప్రతి విధంగా రుణములను పొందే దేశములు, ఒక్క రుణదాతకు గట్టుబడి యుండకుండా రుణములు తీసుకొనే దేశములు ఇతర దేశముల నుండి పొందే విధానం అనుసరిస్తే వెనుకబడిన దేశములకు విశేష ప్రయోజనం అగుతుంది.

ఆర్థికంగా వెనుకబడిన దేశములు ఎదుర్కొంటున్న మరొక ప్రధానసమస్య వృద్ధి పెంచుతున్న జనాభా. ఇట్టి నియంత్రణ వల్ల ఈ సమస్య సమగ్ర పరిష్కారమార్గ ఏర్పడుట లేదు.

సిలోన్‌లో సాంఘిక సంక్షేమానికి కేటాయించిన సొమ్ములో ఎక్కువ భాగం విద్యకు వినియోగపడుతూందని, మొత్తం ఆర్థికాభివృద్ధి కార్యక్రమములకు వినియోగించవలసి ఉన్నదని హైకమిషనర్ చెప్పారు. భారత దేశం అల్పపరిస్థితిని మరి జాగ్రత్త పడాలనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తీకరించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు హైకమిషనర్‌కు స్వాగతం చెప్పారు. ఆర్థికాభివృద్ధికి సంబంధించిన సమస్యలను భారతదేశం సిలోన్‌లు మాత్రమే ఎదుర్కొనటం లేదని, ఈ సమస్యలు ఆసియా దేశములన్నిటిని ఉన్నవని మంత్రి చెప్పారు. భారత దేశంలో తృతీయ పంచవర్షప్రణాళిక విమర్శకు గురియౌతూంది. ప్రజల జీవిత ప్రమాణం ఆశించిన విధంగా వృద్ధిగాంచలేదు. కాగా యిప్పుడు పరిశ్రమలకు ఎక్కువ పెట్టుబడిని వినియోగించవలెనా లేక వ్యవసాయమునకు ఆర్థికస్తోమత కలిగించవలెనా అనే కష్టసమస్య ఏర్పడింది. ఎట్లైనను తమ అంచనా ప్రకారం కృషిలో 80 పాళ్ళు ఫలప్రదమౌతూందని మంత్రి చెప్పారు. ఈ కృషిఫలప్రదం కావటానికి ప్రజలు ప్రశ్రమిస్తారు. ఎందువల్ల నంటే యిప్పుడు ప్రజలు జీవితప్రమాణంలో తక్కువ స్థాయిలో నుండినప్పటికి కష్టపడి కృషిచేసి భావితరము వారికి సౌభాగ్యానికి సుస్థిరమైన పునాదులు వేస్తున్నారు.

ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు శ్రీ ఎస్. వి. అయ్యంగార్, హైకమీషనర్ ఉత్తేజకరమైన ఉపన్యాసం యిచ్చినందుకు కృతజ్ఞతను తెలిపారు.



ఈ నెల 10 వ తేదీన ప్లానింగ్ సచివాలయం సెక్రటేరియట్‌లో సమావేశం జరిపినప్పటి దృశ్యం

చైనా ప్రధానికి పాక్ ఆహ్వానం 'దురదృష్టకరం'

అమెరికా విదేశాంగశాఖ వ్యాఖ్య

వాషింగ్టన్, డిసెంబర్ 11

చైనా ప్రధాని చౌ ఎన్ లై, విదేశాంగ మంత్రి చెన్-ఇ లను పాక్ పర్యటనకు ఆహ్వానించడం 'దురదృష్టకర'మని అమెరికా విదేశాంగశాఖ నేడు వ్యాఖ్యానించింది. ప్రపంచ రాజ్యాలన్నీ శాంతి స్థాపనకై కృషిచేస్తూంటే చైనా అంతర్జాతీయంగా హింసను రెచ్చగొడుతూ ఉన్నదని అమెరికా విదేశాంగశాఖ విమర్శించింది.

చక్కెర కూపన్ల పంపిణీలో అవకతవకల పట్ల నిరసన:

ఈనెల 16వ తేదీ నుండి బోధన్, షక్కర్‌నగర్‌లలో హోటళ్ళమూసివేతకు నిర్ణయం

(ఆంధ్రభూమి విలేఖరి)

చక్కెరనగర్, డిసెంబర్ 11

బోధన్, చక్కెర నగర్‌ల హోటల్ యజమానుల సంఘం డిసెంబర్ 9 వ తేదీ నాడు జరిగిన సమావేశంలో, జాలుకా మునిసిపల్ అధికారులు చక్కెర కూపన్లను 89 హోటళ్ళకు మాత్రమే యిచ్చి మిగిలిన 29 హోటళ్ళకు నిరాకరించినందువల్ల అసమ్మతి సూచనగా ఈ నెల 19 వ తేదీనుండి హోటళ్ళను మూసివేయాలని తీర్మానించారు. చక్కెర కూపను యిచ్చిన వద్ద దర్వాజాలలో కూడా నవంబర్ 9 తేదీ నుండి చక్కెరను సరఫరా చేయటం లేదని తెలుస్తూంది. అధికారులకు సలువురు అభ్యర్థనలు చేశారు. జిల్లా కలెక్టరు నవంబరు 22వ తేదీనాడు చక్కెరను సరఫరా చేయాలని తహశీల్దారులకు ఉత్తరువు జారీచేశారు. కాని అవసరముల మేరకు సరుకు విడుదల చేయలేదు. ఈ పరిస్థితులలో, అన్ని హోటళ్ళకు చక్కెర కూపన్లను జారీ చేసి సక్రమంగా చక్కెర సరఫరా జరుగుతుందని హామీ యిచ్చేవరకు డిసెంబర్ 16 వ తేదీ నుండి అన్ని హోటళ్ళను మూసివేయాల్సి వచ్చిందని వారు తెలిపారు.

సహకార సంఘాల బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 11 (పి.టి.ఐ.)

సహకార సంఘాల బిల్లును అసెంబ్లీ ఆమోదించిన రూపంలో శాసన మండలి నేడు ఆమోదించింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుతం అమలులో ఉన్న సహకార సంఘాల చట్టాలను సమన్వయపరచడం ఈ బిల్లు ఉద్దేశ్యం.

బిల్లుకు ప్రతిపాదించిన తిరిగివరణలలో అధికభాగం వీగిపోయాయి. మరి కొన్నిటిని ఉపసంహరించుకోవడం జరిగింది.

రవీంద్రభారతిలో "అగ్నిపరీక్ష" నాటక ప్రదర్శనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు డిసెంబర్ 11

నాటక రచయిత కె. యల్. నరసింహారావు రచన "అగ్ని పరీక్ష"ను నిన్న రవీంద్రభారతిలో ప్రదర్శించినందుకు రాష్ట్ర సమాచారశాఖ ఇండియన్ నేషనల్ థియేటర్సు హైదరాబాదు శాఖవారిని అభినందించాలి.

చైనా విద్రోహపూర్వకంగా చేసిన దాడి ఫలితంగా భారత దేశమంతటా యేర్పడినఉద్విగ్నమైన వాతావరణంలో వచ్చిన దేశభక్తి ప్రబోధకరమైన సాహిత్యంలో అత్యుత్తమమైన వాటిలో "అగ్ని పరీక్ష" ఒకటని నిస్సందేహంగా చెప్పవచ్చును.

గ్రామీణ వాతావరణంలో, భారత రక్షణ దళాలకు ఒక సైనికవీరుని, విప్లవం కలలుగనే ఒక యువకుణ్ణి, నష్టపోయిన రెండు కుటుంబాలకు సంబంధించిన కథ "అగ్ని పరీక్ష"కు మూలం. చైనా, పశ్చిమదేశమైన భారతదేశంపై చేసిన దురాక్రమణకు దానికి వత్తాసిచ్చే స్థానిక అత్మవంచకులను ఉపయులను బట్టబయలుచేస్తుంది నాటకం.

రవీంద్రభారతి నాగరిక ప్రేక్షకులకు వచ్చే విధంగా కుదించినందు వల్ల నాటకం కొంత దెబ్బతిన్న దేమోనని పిస్తుంది కాని ఐ.ఎన్.టి. బృందంవారు మరికొంత శ్రమపడి నాటకంలో చకచకా నడిచే సంభాషణలకనుగుణ్యంగా, సన్నివేశ కల్పనగించి చూడడ లాంటివి లేకుండా నిడివిని కూడా ప్రదర్శించి ఉంటే అసలు నాటకాన్ని కుదించడం వల్ల కలిగిన లోటు దోషకమయేది కాదేమో.

విప్లవవాది వేణు తండ్రిగా వేసిన పి. యస్. ఆర్. శాస్త్రి లాంటి ఒకరు ఇద్దరు మినహా మిగతావారంతా బాగా నటించారు. ముఖ్యంగా, వేణు తల్లిగా, శ్రీమతి రాధాకుమారి, వెంకన్నగా శ్రీ ఆనందమోహన్, విప్లవ బావతో అల్లుడే వేణుగా గోపాలరావు, మెచ్చుకోదగినట్టుగా నటించారు.

దర్శకత్వం గోపాలమూర్తి వహించారు. ఆయనకు సహాయకుడు శ్రీ పి. శ్రీ చౌదరి రంగ నిర్వహణ శ్రీ వి. ఆర్. సభల, సెట్టింగులు డి. పి. నాయుడు నటరాజన్, జగన్నాథ్ చేశారు. వర్క్‌షేణకు: శ్రీ ఎ. ఆర్. కృష్ణ, శ్రీ యస్. ఆర్. మంత్రి.

మిగతా నటీనటులు: సోమేశ్వరరావు, హేమసుందరం, పరమ్వతి, విద్యాధరి, రవీంద్రరెడ్డి, ఎం. చంద్రశేఖరం, సి. రామలింగశాస్త్రి, పాండురంగారావు, పి. జి. చౌదరి.

ముఖ్యమంత్రి పంజీవరెడ్డిగారు, సమాచారశాఖమంత్రి పి. వి. నరసింహారావుగారితోనవో పలువురు శాసనసభా సభ్యులుకూడా నాటక ప్రదర్శనాన్ని చూశారు. మంత్రి శ్రీనరసింహారావు, రచయిత కె. యల్. నరసింహారావును అభినందిస్తూ తెలుగు సాహిత్యలోకానికి ఆయన చేవ గణనీయమైనదన్నారు.

ప్రదర్శనానికి అనేకమంది పురప్రముఖులు, శాసన సభ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ నాటకానికి ప్రధాన అతిథిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి విచ్చేశారు. భారతదేశంపై చైనాదాడి జరిగినప్పుడు స్వదేశాభిమానం గల విచిత్రమైన రెండు కుటుంబాలు ఎదుర్కొన్న సమస్యలను, అవి తొలగించిన వీరోచితమైన చర్యలను వివరించే నాటకం యిది.

న్యాయ, సమాచార శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యీ సమయంలో ప్రసంగిస్తూ, యీ నాటకం రచయిత అయిన శ్రీ కె. యల్. నరసింహారావు ప్రసిద్ధ రచయితగా పేరుపొందినవారని, చైనా దురాక్రమణ అవసరాలకు సరిస్థితులు సూచనప్రాయంగా వివరించబడిన యీ నాటకంలో మరింత బిగువును, నిండుదనాన్ని కలిగించేందుకు ఏమైనా సలహాలను, సూచనలను ఎవరయినా యిస్తే హృదయపూర్వకంగా తీసుకోవడానికి రచయిత సంసిద్ధులుగా వేచివున్నారని తెలియజేశారు.

ముందుగా సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్రబూధర్ తెలుగులో ప్రసంగిస్తూ, రక్షణ ప్రచారానికి మంజూరయిన రూ. 10,000లలో గత కొద్ది నెలలుగా రక్షణకు సంబంధించిన ప్రచారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో చేయడం జరిగిందని, తద్వారా జాతీయరక్షణనిధికి సుమారు 1 లక్షరూపాయలు సేకరించబడ్డాయని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని, ఇండియన్ నేషనల్ థియేటరువారు ఈ అగ్నిపరీక్ష నాటకాన్ని ప్రదర్శించారు. నాలుగు రంగాలు గల యీ నాటకంలో ప్రతి రంగం చివర తెరపడడంతోనే పశ్చులు హర్షధ్వానాలతో కరతాళ ధ్వనులు చేశారు.

అగ్నిపరీక్ష నాటకం రచయిత శ్రీ కె. యల్. నరసింహారావును పుష్పమాలాలంకృతులను చేశారు చివరలో జాతీయ గానంతో ఆనాటి కార్యక్రమం పరిసమాప్తి చెందింది.

రామగుండం థర్మల్ కేంద్ర నిర్మాణానికై ధర్మతేజకు అనుమతి

రాజ్యసభలో శ్రీ కె. యల్. రావు వివరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 11 (పి.టి.ఐ.)

సమగ్రమైన సంప్రదింపుల అనంతరం ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకొనే పరంపరలో ఆంధ్రప్రదేశ్‌లో రామగుండం వద్ద 2 లక్షల కిలోవాట్ల థర్మల్ విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాన్ని నెలకొల్పడానికై డాక్టర్ ధర్మతేజ సమర్పించిన ప్రతిపాదనను ఆమోదించి, జరిపినదని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు లిఖితరూపంలో సమాధానం యిస్తూ ఈ పథకం ఖర్చు దాదాపు 145 కోట్ల రూపాయలని మంత్రి వివరించారు.

ఖండసారి చక్కెర ఉత్పత్తికి నిర్బంధంగా లైసెన్సులు

హైదరాబాద్, డిసెంబర్ 11

ఖండసారి చక్కెర ఉత్పత్తిదారులు విరిగా లైసెన్సు పొందాలని నిర్బంధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు గెజెట్టులో ప్రకటన చేసింది.

చెరుకు ఉత్పత్తిదారులు మినహా ఇరిగుళు. లైసెన్సు పొందకుండా ఖండసారి చక్కెర కర్మాగారం, లేదా గానుగలను నెలకొల్పరాదని ఈ ఉత్తరువు పేర్కొంటున్నది.

ఈ ఉత్తరువు జారీ కావడానికిపూర్వం ఖండసారి చక్కెర పరిశ్రమ నెలకొల్పిన వారు. 15 రోజులలోగా లైసెన్సులు పొందనలసి ఉంటుంది.

లైసెన్సులను సంవత్సరానికి ఒకసారి మంజూరు చేస్తారు.

ఈ క్రింద పేర్కొన్నవిధంగా లైసెన్సు దుసము చెల్లించాలి రోజుకు 250మణుగుల చెరుకు రసం ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలు: 300 రూపాయలు. రోజుకు 250 నుండి 600 మణుగుల చెరుకు రసం ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలు: 450 రూపాయలు. 600 మణుగులకు పైగా చెరుకురసం ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలు: 600 రూపాయలు.

వాడకందారుల కేంద్ర సహకార విక్రయశాల అభివృద్ధి

న్యూఢిల్లీ డిసెంబర్ 11

వాడకందారుల సహకార విక్రయశాలల ఏర్పాటు నిమిత్తం కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రారంభించిన పథకం క్రింద దేశంలో ఇప్పటివరకు 140 జిల్లాలు విక్రయశాలలు, 2172 ప్రాథమిక విక్రయశాలలు నెలకొల్పబడినాయి. 60,000కు పైబడుకు జనాభాగల అన్ని నగరాలలోనూ పట్టణాలలోనూ 1968-64 వ సంవత్సరాంతంలోగా ఈ కేంద్ర పథకం క్రింద మొత్తం 200 లోకు విక్రయశాలలు 4000 ప్రాథమిక విక్రయశాలలు నెలకొల్పడానికి ఉద్దేశించబడింది. దేశంలో అన్ని రాష్ట్రాలలో నూ త్రిపుర ఢిల్లీ మణిపూర్ లవంటి కేంద్రపాలిత ప్రాంతాలలోనూ వాడకందారుల సహకార విక్రయశాలలు ఏర్పాటు అయ్యాయి.

ఈ సహకార విక్రయశాలలు అన్నింటిలోనూ కలిపి సగటున నెలసరి అమ్మకం రూ 2 కోట్ల వరకు ఉంటున్నదని అంచనా. ఈ పథకం నిమిత్త కేంద్ర ప్రభుత్వం రూ 10 కోట్ల మేరకు ఆర్థిక సహాయం చేస్తుంది. వాడకందారుల సహకార సంఘాలద్వారా పంపిణీ చేసే నిమిత్తం దిగుమతి ఆయ్యే కర్బూరంలో సుమారు 15 శాతం కేటాయింపులని ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఇటీవల ఒక నిర్ణయం చేసింది.

పణిక్కర్ భౌతిక కళేబరానికి అంత్యక్రియలు

మైసూరు, డిసెంబర్ 11

సర్దార్ కె. యం. పణిక్కర్ భౌతిక కాయానికి నేటి సాయంత్రం మైసూరులో వేదాముండిహిల్స్ ప్రాంతంలోఉన్న శ్మశానవాటికలో అంత్యక్రియలు జరపబడినవి. సర్దార్ పణిక్కర్ నిన్న సాయంత్రం హృద్రోగ కారణంగా అకస్మాత్తుగా మరణించారు. ముఖ్యమంత్రి నిజలింగప్ప ప్రభృతులు అంత్యక్రియలకు హాజరైనారు.

పణిక్కర్‌కు రాజ్యసభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

డాక్టర్ పణిక్కర్ స్మృతిచిహ్నంగా రాజ్యసభ సభ్యులు నేడు ఒక నిమిషం మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు.

లఘుపరిశ్రమలకు ముడి పదార్థాల పంపిణీ విధానం

కౌన్సిల్‌లో ప్రతిపక్ష సభ్యుల విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 11

లఘుపరిశ్రమలకు ముడి వస్తువుల పంపిణీ విషయంలో ప్రభుత్వం అవసరిస్తున్న విధానాన్ని నేటి సాయంత్రం కౌన్సిల్‌లో ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ముడి పదార్థాలకోటాను హెచ్చించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావడంలేదని వారు అన్నారు.

బేగంపేట స్టేషన్‌లో ప్రయాణికురాలి వద్ద 400 తులాల దొంగ బంగారం పట్టివేత

హైదరాబాద్, డిసెంబర్ 11 (పి.టి.ఐ.)

నాలుగువందలు తులములు బరువు కలిగిన 40 బంగారు కడ్డీలు విదేశపు గురులు గలవాటిని అక్రమంగా తేరవేస్తుండగా నిన్న సాయంత్రం యిక్కడికి సమీపంలో ఉన్న బేగంపేట రైల్వే స్టేషన్ వద్ద, కస్టమ్స్ అధికారులు లొంబాయి నుండి వస్తున్న ఒక ప్రయాణికురాలి వద్ద స్వాధీన పరచుకున్నారు.

వసువు వచ్చని వస్త్రాలలో లోహము యాభై వేలు రూపాయలకు పైబడిన విలువ గలిగిన దానిని. నడుముచుట్టూ రహస్యముగా కట్టుకొనివుండగా పట్టుకొనినట్లు కస్టమ్స్ శాఖ అధికారి ఒకరు తెప్పారు.

శ్రీ ప్రయాణికురాలిని, ఆమెతో పాటు ప్రయాణంచేస్తున్న ఆమె భర్తను యిబ్బంది మెజిస్ట్రేటు ఎదుట హాజరుపరచారు. ఈ విషయంలో విచారణ జరిగే పర్యంతం వారిని జైలులో ఉంచాలని మెజిస్ట్రేటు ఆదేశించారు.

కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజు శాఖ సూపరింటెండెంటు శ్రీ వి. బుచ్చయ్య, శ్రీయుతులు రామన్, రామకృష్ణసింగ్, కృష్ణారెడ్డి (ఇన్‌స్పెక్టర్సు) నిర్ణ ఇన్‌స్పెక్టరు శ్రీ సుబ్బారావు ప్రభృతుల సహాయంతో బంగారు కడ్డీలను స్వాధీన పరచుకున్నారు.

ఈనెల 26న జర్నలిస్టుల మహాసభలు

మదరాసు, డిసెంబర్ 11

ఈ నెల 26వ తేదీన బొంబాయిలో అఖిల భారత జర్నలిస్టుల మహాసభకు ప్రధాని నెహ్రూ ప్రారంభోపన్యాసం ఇచ్చుతారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ సమావేశాలకు శ్రీ ఎ. పి. జైన్ అధ్యక్షత వహిస్తారు.

పౌర హక్కుల బిల్లును శీఘ్రంగా ఆమోదించాలని జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, డిసెంబర్ 11 (రాయిటర్)

గత జూన్ నెలలో స్వర్గీయ కెన్నెడీ ప్రతిపాదించిన పౌర హక్కుల బిల్లును ఆమోదించవలసిందిగా అమెరికా కాంగ్రెస్‌కు అధ్యక్షులు జాన్సన్ నిన్న విజ్ఞప్తి చేశారు.

ఎక్సైజ్ పన్నుతో అమ్మకంపన్నులీనీకరణ ప్రతిపాదనకు రాష్ట్రాల వ్యతిరేకత

న్యూఢిల్లీ డిసెంబర్ 11

సెంట్రల్ ఎక్సైజ్ పన్నులో అమ్మకం పన్నును లీనీకరించాలనే ప్రతిపాదనకు రాష్ట్రాల ప్రభుత్వాలన్నీ వ్యతిరేకంగా ఉన్నవని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు రాజ్యసభలో చెప్పారు.

మంత్రుల పర్యటనలు

పశ్చాత్తాప పంచాయతీరాజ్ శాఖల మంత్రి డా. ఎమ్ చెన్నారెడ్డి డిసెంబర్ 13వ తేదీన వారంగల్ శ్రీశైలం వెళ్తారు. డిసెంబరు 15వ తేదీన నాగార్జున సాగర్ వెళ్లి ఆనకట్ట ప్రాంతాన్ని, కాలువను సందర్శిస్తారు. తిరిగి వీరు 16వ తేదీన రాజధానికి చేరుకుంటారు.

* * *

మునిసిపల్ పరిపాలనాశాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య డిసెంబర్ 12వ తేదీన తెనాలికి బయలుదేరి వెళ్తారు తిరిగి 19వ తేదీన రాజధానికి చేరుకుంటారు.

పంచాయతీ సమితుల ఫైనాన్షియల్ కార్పొరేషన్

సంతానం కమిటీ సిఫార్సులపై ప్రభుత్వం పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 11

పంచాయతీ సమితులు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి పంచాయతీ సమితుల పైనాన్షియల్ కార్పొరేషన్‌ను నెలకొల్పాలని సంతానం కమిటీ చేసిన సిఫార్సును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు అసెంబ్లీలో పంచాయతీరాజ్ శాఖమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఫోనిక్స్ వస్త్రాలు
మీరు కొనేచోటలోమేలైనవి
ఫోనిక్స్ మిల్స్
రిటైల్ షాపు
9/13 మహాత్మాగాంధీ రోడ్
సికింద్రాబాద్-3

ఎన్ బిసి బేరింగులు
చక్రాలను త్రిప్పుచూ పరిశ్రమల మరియు

బండ్ల చక్రాలను తిరిగేలా చేస్తాయి
ఎలనన
NBC
బేరింగులు
★ హెచ్చు తగ్గులు లేకుండా చేయబడ్డాయి
★ శాస్త్రీయ పద్ధతిని వాడ్యతను పరీక్షించి మరి చేయబడ్డాయి
★ శ్రేష్ఠమైన క్రాంప్ క్రోమ్ స్టీల్‌తో చేయబడ్డాయి
★ మంచి రూపమైన డిజైన్
ఉత్పత్తి చేయువారు: నేషనల్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. (లేరింగ్ డివిజన్) జైపూరు
సేల్స్ ఆఫీసులు
ఇండియా ఎక్స్‌ఛేంజ్ బిల్డింగ్, కలకత్తా-1 బి/3, ఎడ్వెర్డ్, 12-ఎ, బ్యాక్ బే రిక్లమేషన్, హోర్నిమాన్ రోడ్, బొంబాయి-1. ఎ-337, డిఫెన్స్ కాలనీ, న్యూఢిల్లీ. అమర్ నివాస్, 56, మహిత రోడ్, అమృతసర్. ఆస్కో హౌస్, ట్రిచీ రోడ్, కోయంబత్తూరు.
దేశాన్ని పటిష్టం చేయండి - జాతీయ పథకాలను కొనండి
ఎస్ఎస్-ఎన్బిసి

వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగి ఎజ్జ లేబిలు
జలుబును ఎదుర్కోండి




మామూలుదని భావించే జలుబు మీలోని రోగమును ఎదుర్కొనే శక్తిని పోగొట్టుతుంది. దేహమును బలహీనపరచి రోగములు కలిగే అవకాశమును కలిగిస్తుంది. వాటర్‌బరీస్ కాంపౌండ్‌యొక్క విశిష్టమైన త్రివిధ క్రియ ఉపశమనమును కలిగిస్తుంది, మళ్లీ సత్తువనిస్తుంది మరియు రోగనిరోధక శక్తిని హెచ్చుచేస్తుంది. దానిలోని చురుకుగా పనిచేసే క్రియోసోట్ మరియు గయికోల్ జలుబునుండి ఉపశమనము కలిగించును; దానిలో చేరే ఇనుముయొక్క సత్తువ మరియు బలవర్ధక పదార్థములు, మాల్ట్ మరియు స్లీహ సారములు ఆకలిని పుట్టించును. కోల్పోయిన శక్తిని భర్తీచేయును, రోగము మళ్లీ రాకుండా ఉంచేలా రోగనిరోధక శక్తిని కలిగించును.
ఏ శీతోష్ణస్థితిలోనైనా రోగనిరోధక శక్తికి ఎజ్జ లేబిలు గల వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి.
వాటర్‌బరీస్ కాంపౌండ్‌లోగల క్రియోసోట్ మరియు గయికోల్ కఫమును విడతీసి ఉమ్మిలో పోయేలాచేయును మరియు కుళ్లుటను అడ్డును. అవి ఊపిరితిత్తులను శుభ్రపరచును, దగ్గు, జలుబు, ఉబ్బసపు అసౌఖ్యము, శ్వాసనాళపు అస్వస్థతలను పోగొట్టుటలో సహకరించును మరియు రోగములు మళ్లీ రాకుండా చేయును.
వాటర్‌బరీస్ కాంపౌండ్
దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను నివారించుటకు శక్తిని కలిగించును
వార్నర్-లేంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపితము)
JWT/WL-1988

మద్రాస్, ఆంధ్ర, కేరళ, మైసూరు, గుజరాత్‌లకు హోల్‌సేల్ డీలర్లు
కళింగ కార్పొరేషన్, 28, అపోలో స్ట్రీట్, బొంబాయి - 1

వాణిజ్య భూమి

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వాటాల ధరలలో నిలకడ ధోరణి

హైదరాబాదు, డిసెంబర్ 11 (పి టి ఐ)

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో ఒక్క అల్విన్ మెటల్స్ వాటాలలో తప్ప వేరే కంపెనీల వాటాలలో వ్యాపారం జరగలేదు. అల్విన్ మెటల్స్ వాటాలధరలు నిన్నటి ముగింపు ధరల పై 18 నయా పైసలు తగ్గి 11-94 వద్ద ముగిశాయి.

నేటి ముగింపు ధరలు:

అజమ్‌జాహి:- 68-00; ఎపి పిల్స్ 10—25; కిర్లోస్ పేపరు 18—56; నిజామ్‌సుగర్ 58-00; సింగరేణి కాలరీస్ 9-50; డి సి ఎం. 79-00; ఎం ఎస్. కె. 1—62; ఉస్మాన్ షాహి 52—00; మార్టిలిక్స్ 2-50; కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్స్ 28-00; కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్ 9-00; బకోకెమికల్ 4-06; వజీర్ సుల్తాన్ 35-00; తుంగభద్రా ఇండస్ట్రీస్ 9-37; అసిబెస్టాస్ సిమెంట్ 28-00; రోలర్ ఫ్లోర్ 4-60; హైదరాబాదు పాటరీస్ 12-00; పరియమ్ సిమెంటు 100-00; ఇండియన్ టెలిఫోన్ 50-00; ఆటోఫిన్ 50-00; అల్విన్ మెటల్స్ 11-94; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 31-00; మోపెడ్స్ ఇండియా 2-50.

ప్రిఫరెన్స్ వాటాలు

ఎన్.ఎస్.రైల్వే (5 శాతం) 210-00; ఎన్.ఎస్. రైల్వే (6 శాతం) 224-00; నిజామ్ సుగర్ (5 శాతం) 19-00; నిజామ్ సుగర్ (4 శాతం) 15-00; ఇమ్ఫూర్ పేపర్ (6 శాతం) 88-00; సిరి పిల్స్ (6 శాతం) 125-00; వజీర్ సుల్తాన్ (7 శాతం) 95-00.

సెక్యూరిటీలు

ఆంధ్రప్రదేశ్ రుణాలు:- 4 1/2 శాతం (1974) 99-31, 4 1/4 శాతం (1970) 98-12; 4 1/4 శాతం (1972) 98-75; 4 శాతం (1987) 97-00; 4 శాతం (1968) 97—00; 4 శాతం (1971) 96-50.

హైదరాబాదు స్టేట్ రుణాలు

4 శాతం (1967) 97-00; 4 శాతం (1968) 97-00

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు. 4 1/4 శాతం (1970) 92-00

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో లాభపాటి అమ్మకాలు పాగటంతో కొన్ని ముఖ్యమైన కంపెనీల వాటాల ధరలు కగ్గాయి. టాటా ఆర్డినరి, ఇండియన్ బరన్, సెంచరి, లోహిమార్ మిల్స్ వాటాల ధరలలో ఈ తగుదల కనిపించింది.

నేటి ముగింపు ధరలు:-

టాటా ఆర్డినరి 144-75, ఇండియన్ బరన్ 25-10, బొంబాయి డైయింగ్ 60-90; సెంచరి. 678-50; లోహిమార్ 338-00; స్టాండర్డ్ 880-00 స్వదేశి 250-50, ఎ. సి. సి 150-25, జేహాపూర్ మగర్ 289-00, బొంబాయి బర్మా పాతది. 61-80. నేషనల్ రేయాన్స్ 885-50, హింద్ మోటార్స్ 19-40 ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 160-00 సిడియా 15 60, టాటా కెమికల్ 17-00; టాటా లోకో మోటివ్స్ 298-00, వోల్టాస్ 259-00, ప్రీమియర్ ఆటోమొబైల్స్. 100-00, శివరాజ్ పూర్ సిండికేట్ 19-76,

సెక్యూరిటీలు స్థిరంగా ఉన్నాయి

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

నేటి ముగింపు ధరలు

వాయిదా జాబితా:— డెక్కన్ సుగర్స్ 12-25; కొచిన్ మలబార్స్ 4.25; కజ్యాలిడేటెడ్ కాఫీ 21-90; కొక్కర్ లాన్యాలి 4-35; పెరియకర మలై 3-49; లక్ష్మి 182—50; మదురా 1—86; సాక్ ఇండియా విసికోజ్ 142—00; తిరువాన్కూరు రేయాన్స్ 35.60; అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 19-15; అశోక్ లిల్యాండ్స్ 7-20; బాల్మియా సిమెంట్స్ 12-62; ఇండియా సిమెంట్ 5—46; మెట్టూరు కెమికల్స్ 12-28

వగడు జాబితా:— ఇండియా గవర్నమెంటు రుణాలు 4 1/2 శాతం (1985) 100-00. 4 1/2 శాతం (1986) 100-00; మద్రాసు గవర్నమెంటు రుణాలు 4 1/4 శాతం (1970) 98-60; 4 1/4 శాతం (1972) 98-30; 4 1/2 శాతం (1974 98.95

బ్యాంకులు:— ఇండియన్ బ్యాంకు 158-00; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 146-50; పంజాబ్ నేషనల్ బ్యాంకు 19.30.

సుగర్స్:- ఆంధ్ర 17-30; కావేరి 114-00, ఇండి 38-50; కె సి.పి 28-90; మైసూర్ 46-75

రబ్బర్స్:- కైలాస్ 6-50; రాజగిరి 21-10; మలబార్ 16-02; వైకుంఠం 88-75

టీ:— దేవహాలా 24—60; హైలాండ్ 12 60; హైలాండ్ 15—65; కామన్ 28—87 పార్క్‌సైడ్ 23-50, పీరీ మేడ్ 20-50; యునైటెడ్ 80-00; మాట్టుపెట్టి 28-75

కాఫీ:- కాఫీబ్యాంక్స్. 16—10; రాజేంద్ర. 10-42

షుగర్ స్టీల్స్: బజాజ్ హోమ్స్ 297—00 కోయంబత్తూరు కాటన్ 167—00 కోయంబత్తూరు పయోనీర్ 258-50. ధరంపాల్ 216—00; మెట్టూరు 290-00; ప్రిమియర్ 280-00; రాజలక్ష్మి 97-00; వసంత 255—00 వెంకటేశ 150-00

సిమెంట్స్:- ఎరిస్సా 15-56.

కెమికల్స్:- ఫ్యాక్టస్ 6-10, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 222—00

ఇతరములు:- బిన్నీ 287-50; కార్పొరన్‌డమ్ 188-50; మద్రాసు రబ్బరు 14-80; ప్యారిస్ కన్జెక్షనరీ 8-20; బ్యాటిస్ ఇండియా 184-00; టెక్స్‌టూల్స్ 146 50; యునైటెడ్ బ్రూయరీస్ 33-25; వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 284-00

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

నేటి ముగింపు ధరలు

క్లియర్డ్ సెక్యూరిటీలు:- బిర్లా 38-12; బుర్రాకూర్. 17-69; డన్‌లప్ రబ్బరు 87-00; ఇండియన్ అల్యూమినియమ్ 29-62; గెస్ట్ కీన్ 26-62; రోహ్‌టాస్ ఇండియా 12-62; హిందుస్తాన్ మోటార్స్ 19-41; ఇండియన్ కాపర్ 8-46; ఇండియన్ బరన్ 25-19. కె.కె కాటన్ 13-00; కిశోరామ్ ఇండియా 26-87; ఓరియంట్ పేపర్ 39-16; ఓరిస్సా సిమెంట్ 14-37; శ్రీగోపాల్ 25 - 19; టెక్స్‌స్టయిల్ మెషినరి 28-15.

నాన్‌క్లియర్డ్ సెక్యూరిటీలు:— 3 శాతం రుణం (1986) 65-80; 3 శాతం రుణం (1970/75) 90-75; 4 శాతం రుణం (1969) 99-55; 4 శాతం రుణం (1981) 98-68; 4 శాతం రుణం (1972) 99-35; 4 శాతం (మద్రాసు) రుణం (1969) 98-50.

బ్యాంకులు:— యునైటెడ్ (వది రూపాయలు చెల్లించినది) 7-62.

కాటన్స్: భారత కామర్స్ 28-44; ఎల్విన్ 28-12; జయశ్రీ 17-06; న్యూ విక్టోరియా 1-50.

జూట్స్:— అమాల్గమేటెడ్ 24-31; బెంగాల్ 266-00; ఈస్ట్ ఇండియన్ 30-87; సౌత్ కరన్‌పురా 8-75

జనవరా:— ఆక్ల్యాండ్ 150-00; బాలి 253-00; బర్నాగూర్ 218-00; కాలెడోనియన్ 181-00; చిట్టివలస 10-31; గ్యాంగెన్ 18-66; జెల్టా 160-00 లాన్ డౌన్ 98-00; న్యూ సెంట్రల్ 13-25 ప్రెసిడెన్సి. 5-50; రిలైయన్స్ 8-00. ఇంజనీరింగ్:— భారత్ బాల్ బేరింగ్ 14-75, బర్న్ 813-00, బివాని మెటల్ 12-00, ఇండియన్ స్టాండర్డ్ వ్యాగన్ 36-87, జెన్సప్ 24-94. జె కె స్టీల్. 18-12, మెషినరి మాన్యు ఫ్యాక్చరింగ్స్ 24-12, మార్టిల్. 2—69 నేషనల్ బరన్ 6-00. రేమన్ 5-00 పెన్ బ్యాలి 15-12 వెల్‌మన్ ఇన్ క్యాండిసెంట్ 8-19.

సుగర్స్:— రామ్‌నగర్ కేన్ 29-31 టీ:— లూకా 4—69, రంగ్‌మట్టి 50—00 సూమ్ 95—50.

ఇతరములు:— మెటల్ కార్పొరేషన్ 8-00; అశోకా 7-37; దాల్మియా 12-75; ఆల్కలీ. 53-50; ఫ్రాంక్ రాస్. 2-75; కలకత్తా ఎలెక్ట్రిక్ 14-50; యు. పి. ఎలెక్ట్రిక్. 146-00; ఏషియన్ రిఫ్రాక్టరీస్ 11—12; ఏషియాటిక్ ఆక్సిజన్. 14.00; అల్యూమినియమ్ కార్పొరేషన్. 13-62; బంగెలోర్ లిమిటెడ్. 26-75; భారతనిధి 6-44; బ్రిటానియా బిస్కట్ 50-25; బి. ఐ. సి. 9-00; బ్రిటిష్ పెయింట్స్ 22-62; కలకత్తా టాంప్సు 10-69; డైయర్ మీకింగ్; 31-87; క్లైవ్ రాబ్ ఇన్వెస్ట్‌మెంట్స్. 8-56; ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 13-06; జెనరల్ సైర్స్. 10-00; హింద్ అల్యూమినియమ్ 13-81; హింద్ ప్రైవేట్ 14-12; ఇన్సులేటర్ హోలెన్ 14-25; ఇండియన్ ఆక్సిజన్ 26-62; ఇంపీరియల్ టొబాకో 10-37; జయశ్రీ టీ ఇండియా. 14-50; జె కె సింథెటిక్ 13.94; జార్జెస్ హ్యాండర్‌సన్. 78-00 న్యూ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్. 50-00; మెటల్ డిస్ట్రిబ్యూటర్స్ 4—50; నేషనల్ కెబుల్ 28—87; నేషనల్ టొబాకో 13.37; నేషనల్ రబ్బర్ 13—44; ఫిలిప్స్ ఇండియా 27-87; పాలాలెస్ 17.69; యూనివర్సల్ ఎలక్ట్రికల్ 9-94; సిసిల్క్ 10-03; యూనియన్ కాలైడ్ 42-62; యూనివర్సల్ కేబుల్ 12-12 ఇండోబర్మా పెట్రోల్ 21-87; బల్లార్ పూర్ 18-37; ఇండియా పేపర్ మిల్స్ 19-06 సిర్పూర్ 13—50; శేషశాయి 8-00, టిటాగర్ 17-12; స్ట్రాపోడర్ట్ 10-65; ఇండియా స్టీమ్‌షిప్ 7-12

ప్రిఫరెన్స్ వాటాలు

బెంగాల్ కెమికల్ (7-1/2 శాతం) 11-31; విర్పర్ సిస్ట్రిక్ట్ 71—00; కలకత్తా ఎలెక్ట్రిక్ 7-87; ఇండియన్ బరన్ 80-00; మాట్టెన్‌బర్గ్ 80-50

నూనెగింజలు

బొంబాయి

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో ఇంతవరకు ఊర్ధ్వముఖంగా సాగిన వేరుసెనగ ధర తగ్గుదల చూపడం మొదలు పెట్టింది. అముదాల ధరలు ప్రారంభంలో హెచ్చుగానే ఉన్నాయి కాని మద్దతు లేకపోవడంతో అంతకు ముందు వచ్చిన లాభాలు నిలవలేదు అవిసెలధర నిరాఁగా ఉంది. అముదాలలో 5 వేలు క్యాండీలు వేరుసెనగలలో 10 వేల క్యాండీల వ్యాపారం జరిగింది

అముదాలు మార్చి ప్రారంభం 116 25 ముగింపు 595—37 (జూన్) ముగింపు 168—25

వేరుసెనగ (జనవరి) ప్రారంభం 221-37; ముగింపు 220-75; (ఏప్రిల్ 226-37

ఎక్స్‌పెల్లర్ (జనవరి) ముగింపు 374—00 (ఏప్రిల్) ముగింపు 342-00; అవిసెలు (మార్చి) 36-25; (జూన్) 37-12

ప్రత్తిగింజలు (జనవరి) 97—00 (మార్చి) 100—00

హైదరాబాదు

వేరుసెనగనూనె బాయిదా ధరలు:- డిసెంబరు. ఫిబ్రవరి కాంట్రాక్టులో వ్యాపారంలేదు వేరుసెనగ తెలకపిండిలో కూడా వ్యాపారంలేదు

రెడీ ధరలు:—

నూనెగింజలు అముదాలు 61-50; అముదం 13—50; వేరుసెనగ 77—00. వేరుసెనగనూనె 17—70; వేరుసెనగ తెలకపిండి 24—50

ప్రత్తి

బొంబాయి

బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో ధరలు స్థిరంగా ఉన్నాయి స్థిరంగా ప్రారంభమైన ధరలు తగ్గుముఖం పట్టాయి కాని తరువాత లాభపాటి జేర సాగడంతో ఈ తగ్గుదల భర్తీ అయింది మొత్తం మీద 15 వేల బేళ్ళ వ్యాపారం జరిగింది ఐ పి సి మొగలాయి జిల్లా (మార్చి) ప్రారంభం 720-50 ముగింపు 720—75

రెడీ ధరల మార్కెట్ స్థిరంగాఉంది

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్ : 41255

100 కిలో గ్రాముల తూకం

బుధవారం 11-12-68

సన్నబియ్యం కొ	70—00	84—00
దొడ్డు బియ్యం	55—00	56—00
గొల్లబియ్యం	50—00	52—00
అక్కుళ్ళు	56—00	67—00
ఢిల్లీ లోగాలు	—	—
తెల్ల జొన్నలు	42—00	46—00
చప్పి జొన్నలు	32—00	38—00
పచ్చ	32—00	38—50
సమపు	145—00	178—00
పెద్ద కందులు	66—00	70—00
ఎర్ర కందులు	60—00	64—00
పెసలు కొ	50—00	60—50
మినుములు	57—00	68—75
పెసగలు	55—00	56—00
ఉలవలు	29—00	29—50
బెల్లం	75—00	85—00
మిర్చి	95—00	180—00
చింతపండు	45—00	75—00
ఉల్లిగడ్డ	22—00	31—25
గోధుమలు	60—00	70—00
మక్క గోధుమలు	58—00	55—00
కుసుమలు	46—00	50—00
నువ్వులు	90—00	115—00
యిలాతివలుకు	70—00	76—00
పెదయిలాతి	90—00	95—00
అముదాలు	60—00	60—50
ప్రత్తిగింజలు	32—00	40—00
జూనె		17-50
పెద్ద కందిపప్పు	92—00	98—00
చిన్న కందిపప్పు	84—00	90—00
మినప పప్పు	83—00	84—00
పెసర పప్పు	78—00	78—00
పెసగ పప్పు	62—00	67—00
పరిపెసగ పప్పు	78—00	79—00
లంక పప్పు	63—00	
దనియాలు	69—00	88—00
ఇలాతికాయ	63—00	

బొంబాయి మార్కెట్

బుధవారం 11-12-68

బులియన్ వెండి	244—44
రాగిముక్కు	605—00
సీసం	216—00
టిన్	320-00
పుదీన	95—00
పాదరసం	2150
సర్పూరం	27—00
లవంగాలు	295—00

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దది	44—55
సీజాం	45—24
కోరమాండల్ రెడి	45—50
అవిసె పెద్దవి	32—12
చిన్నవి	36—00
ఆముదాలు (మద్రాసు)	32—75
" పెద్దవి	32—12
వేరుసెనగ నూనె రెడి	17—60
అవిసె నూనె	15—35
ఆముదం (మొదటిరకం)	15-40
" (రెండవరకం)	13—65
మిర్యాలు	158—00
కొబ్బరినూనె	28—75

వచ్చే ఏడాదిలో బియ్యం, చక్కెర పరిస్థితి మెరుగు కాగల సూచన

స్వరణ్ సింగ్ హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

వచ్చే ఏడాదిలో బియ్యం. చక్కెర పరిస్థితి మెరుగుపడగలదని ఆహార వ్యవసాయ శాఖామంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు.

గతంలో అనుభవం దృష్ట్యా చక్కెర, బియ్యం నిల్వలు పెట్టడానికి విశ్వాణాత్మక చర్యలు గైకొంటున్నామనికూడా ఆయన అన్నారు

వడ్లు బియ్యం సేకరణకు ఇతోధిక చర్యలు గైకొనగలమని. కంట్రోళ్ళను ఇప్పటికంటె పటిష్ఠం చేయగలమని ఆయన అన్నారు ముఖ్యంగా బియ్యం. చక్కెర, టోకు వ్యాపారం విషయంలో కంట్రోళ్ళను పటిష్ఠం కావించగలమని ఆయన అన్నారు

చక్కెర విషయంలో పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉన్నదని అంటూ. ఇటీవలి ఉత్పత్తి పంచవాలసుబట్టి చూస్తే కనీస అవసరమైన 28 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించగలమనే ఆశాభావాన్ని శ్రీ స్వరణ్ సింగ్ వ్యక్తంచేసారు మరి ఇంకా గట్టిగా కృషిచేస్తే 30, లేక 31 లక్షల టన్నుల వరకు చక్కెర ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోగలమని. వచ్చే ఏడాదిలో పరిస్థితి చాలా వరకు మెరుగు పడగలదని ఆయన అన్నారు.

నగరంలో సాంస్కృతికోత్సవాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11

సెవెన్ స్టార్స్ సిండికేట్ యాజమాన్యం క్రింద అంతర్ కళాశాల ఏడు దినముల సాంస్కృతికోత్సవములు ఇవ్వాళ రామకోటిలోని తిలక్ హాలులో ప్రారంభమైనవి.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు.

ఈ సిండికేట్ నిర్వాహకుల కృషిని శ్రీ సంజీవరెడ్డి ప్రశంసిస్తూ, వీరు ఆంధ్ర నాటక కళా పరిషత్తువల్ల యిటువంటి యితర సంస్థలవల్ల కొంత సహాయాన్ని పొంట తమ కార్యక్రమములకు శాశ్వతపునాదులు నిర్మించుకోవచ్చునన్నారు

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఉపన్యాసం కొనసాగిస్తూ యిలాఅన్నారు

"నాటక, నాట్య, సంగీత కళలలో బోధనావకాశములు కల్పించటానికి, శిక్షణ నివ్వటానికి రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయముల ప్రతినిధులతో, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఒక కమిటీని యిటీవల నియమించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఒకడిప్లొమాకోర్సు ప్రారంభించబడింది. ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో కూడా భరత నాట్యం, సంగీత కళలలో శిక్షణా తరగతులు ప్రారంభిస్తారని ఆశిస్తున్నాము"

ప్రారంభంలో, సిండికేట్ తరపున శ్రీ కాండిల్య అతిథులకు స్వాగతం చెప్పారు. విద్యార్థుల సాంస్కృతికోత్సవాలకు సంగీత నాటక అకాడమీ ఆర్థికంగాను, తదితర మార్గాలలోను సహాయం చేయాలని ఆయన కోరారు. నగరంలోని వివిధ కాలేజీలలో అధికార యాజమాన్యం క్రింద జెలుగు యూనియనులు నిర్వహిస్తున్న సాంస్కృతిక ఉత్సవాలను యిప్పుడు నిలిపివేయటంవల్ల, అటువంటి ఆర్థిక సహాయం పొందవలసిన అగత్యం లేన్నగా ఉన్నది.

అటువంటి జీవితంలో సాహిత్యపు స్థానాన్ని గురించి శ్రీ సి. నారాయణ రెడ్డి ఉపన్యసించారు. సంస్కృత నాటకములు, సమకాలిక నాటకములు వీటి సంబంధమును గురించి శ్రీ ఉషశ్రీ ప్రసంగించారు.

సాహిత్యానికి జీవితమే ప్రేరణకారియని ఉభయులు అంగీకరించారు. ఒకకాలంనాటి సాంఘిక మత సాంస్కృతిక సంప్రదాయాలు, నాటి సాహిత్యంలో ప్రతిబింబితమైన వస్తువు. శాశ్వతమైన ఆదర్శములు, ఆధ్యాత్మిక. సాంస్కృతిక విలువలు సర్వే సర్వత్ర సాహిత్యానికి ప్రభోధం కలిగించినగని. ఈ సత్యం సనాతన. అధునాతన సాహిత్యములు రెంటిని వర్తిస్తుందని ఉషశ్రీ చెప్పారు

ఉపన్యాసముల అనంతరం నాట్య నాటక, సంగీత కళలలో పోటీలు నిర్వహించారు.

ఫ్రాంక్ సినాట్రాజూనియర్ క్షేమంగా స్వగృహంచేరిక

లాస్ ఏంజిల్స్, డిసెంబర్ 11 (రాయిటర్)

రెండు రోజుల క్రితం అపహరించబడి కనబడకుండా పోయిన ఫ్రాంక్ సినాట్రా జూనియర్ నేడు తన తల్లి ఇంటివద్దకు చేరుకున్నాడు. ఈతని విడుదలకు కొంత సొమ్ము చెల్లించినట్లు పికి కుటుంబంలోని ఒకరు చెప్పారు. కాని ఎంత సొమ్ము చెల్లించినదీ తెలియ చేయలేదు.

జనగామ హిందీ ప్రేమీ మండలి

జనగామ, డిసెంబర్ 11

జనగామ హిందీ ప్రేమీ మండలి సర్వసభ్య సమావేశం శ్రీ పెద్ది నారాయణ అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి గౌరి పెద్ది రామకృష్ణారావు వార్షిక నివేదికను సమర్పించారు 1968 ఆదాయవ్యయాలు 1964 ఆదాయవ్యయ అంచనాలు ఆమోదింపబడినవి. ఈ దిగువ సభ్యులు 1964కు నూతన కార్యనిర్వాహక వర్గముగా ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ చందా యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీ పెద్ది నారాయణ కోళారపిలి శ్రీ ఎల నర్సింహులు, కార్యదర్శి శ్రీ గౌరిపెద్ది రామకృష్ణారావు సహాయ కార్యదర్శులు శ్రీ నియ్యగడ్ అన్నదులు. శ్రీ వై పెరుమాళ్ళయ్యగారు శ్రీ వి వరహరిస్వామి బి మత్స్యగిరి శ్రీ జి రామకృష్ణారెడ్డి, కె కుమారస్వామి, శ్రీ కాచ శివయ్య శ్రీ రాగి నర్సింహులు, శ్రీ మాదం లక్ష్మీనారాయణ సి హనుమంత రావు. శ్రీ బి యస్ యస్ శాస్త్రి సభ్యులు. ఈ దిగువ వారు దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్రకు ప్రతినిధులుగా ఎన్నికైనారు

డాక్టర్ ఎస్ ఎస్. రామారావు శ్రీ గౌరిపెద్ది రామకృష్ణారావు, శ్రీ చందా యాదగిరి, శ్రీ పెద్ది నారాయణ శ్రీ వై. పెరుమాళ్ళు శ్రీ బి మత్స్యగిరి శ్రీ వల నర్సింహులు శ్రీ నర్సింహులు

మండలి కార్యదర్శి వందన సమర్పణతో సభముగిసినది.

ఉత్తరప్రదేశ్‌లో చైనీస్ గూఢచారులు?

లోక్ సభలో ప్రశ్న

న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (పి టి ఐ)

కొంత కాలంక్రిందట ఉత్తరప్రదేశ్‌లోని పిథోరాగడ్ జిల్లాలో అరెస్టు చేయబడిన కొంతమంది చైనా దేశపు గూఢచారులు పోలీసులను మాయం చేసి తప్పించుకుని పోయిన విషయం యథార్థమేనా అని నేడు లోక్ సభలో శ్రీ ప్రకాశ్ వీర శాస్త్రి విదేశీయ వ్యవహారాల మంత్రిని ప్రశ్నించారు

ప్రజా శేయస్సు దృష్ట్యా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం మంచిది కాదని మంత్రి శ్రీ ఆర్ ఎమ్ హజార్నవీస్ అన్నారు

అంతర్ విశ్వ విద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

నగర బృందానికి వీడ్కోలు

సాయంకళాశాల విద్యార్థి నాయకత్వం

హైదరాబాదు, డిసెంబర్ 11 పి.టి.ఐ

ఈ నెల 20వ తేదీ నుండి గ్వాలియర్‌లో జరుగబోవు అఖిలభారత అంతర్ విశ్వ విద్యాలయ వెయిట్ లిఫ్టింగ్ శరీర ప్రదర్శన పోటీలలో పాల్గొనే ఉస్మానియా నిశ్వ విద్యాలయం బృందానికి వీడ్కోలు సాయంకళాశాల విద్యార్థి శ్రీ రాములు నాయకత్వం వహిస్తారు

శ్రీ రాములు. శ్రీ ఎన్ వరప్రసాదరావు లైట్ హెవీవెయిట్ విభాగం పోటీలలో పాల్గొంటారు

ఈ బృందంలోని ఇతర సభ్యులు:— శంకరయ్య (ఫ్లైవెయిట్) హెన్నీవుడ్ (బిడ్డి, ఖలీమ్ (బాన్‌టమ్‌వెయిట్) ఆర్. ముద్గోల్కర్ (ఫెదర్ వెయిట్) గోపిరెడ్డి రఫీఖిల్ హావన్ (లైట్ వెయిట్) దయాకర్ నాయుడు, తైరాజ్ (మిడిల్ వెయిట్) గురునాథ్ పిళ్ళై (మిడిల్ హెవీ వెయిట్) రఫీక్ ఆలీ లక్రి (శరీర ప్రదర్శన మీడియమ్ గ్రూప్) కాశాన్ ఆలీ (శరీర ప్రదర్శన-పొడుగువారి తరగతి.)

ఈ బృందానికి శ్రీ పి. ఎస్. నాయుడు మేనేజరుగాను, శ్రీ ఎమ్. ఎ. మజీద్ కోచ్‌గాను వీరితో ఉంటారు

చైనీస్ నాయకులకు ప్రయాణానుమతిపై లోక్ సభలో రభస

న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (పి.టి ఐ)

మనం అంగీకరించని పక్షంలో చైనీస్ నాయకులు దూరపు చారిన వెళ్ళవలసి వస్తుందన్న కారణంగానే. వారు కొన్నాళ్ళు రైళ్లలో వెళ్ళే సమయంలో భారత భూభాగం మీదుగా విమానాలలో వెళ్ళడానికి అనుమతించడం జరిగిందని లోక్ సభలో ప్రకటించడం ద్వారా ప్రధాని నెహూ సభలో "తప్పు, వాస్తవ విరుద్ధం" అయిన ప్రకటనచేసారని డాక్టర్ శ్రీలోహియా ఆరోపించడంతో నేడు లోక్ సభలో చిన్న దుమారం చెలరేగింది

ఈ విషయం సభ నియమావళి లోని 116వ నిబంధన క్రింద ప్రస్తావించడానికి డాక్టర్ లోహియా సభాధ్యక్షుని అనుమతి కోరారు. శ్రీ లోహియా ఉత్తరాన్ని చదివేశాంగ శాఖకు అందజేశామనీ వారి సమాధానం అందినవెంటనే తాను నిర్ణయం ప్రకటించగలనని డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తిరావు అన్నారు.

అయినప్పటికీ ఆ సమస్యను సభలో ప్రవేశపెట్టాలని శ్రీ రామ సేవక్ యాదవ్ డాక్టర్ లోహియాకోరారు అదేసమయంలో పలువురుసభ్యులు కూడా పట్టుపట్టగా సభ్యులు ఒకవైపున ఈలా గందరగోళంగానే ఉన్నా, డాక్టర్ లోహియా తమ ప్రసంగాన్ని కొనసాగిస్తు ఇండియా మీదుగానైరోబీకు ప్రయాణం చేయడము దూరపుమార్గమనీ, "ఇండియా గౌరవాన్నిమట్టిపాలుచేయడానికే చైనీస్ ఆ విధంగా అనుమతి కోరారు" అని అన్నారు.

శ్రీ మణిరామ్ బాడి, శ్రీ యాదవ్ తెల్పిన అభ్యంతరాలను స్పీకర్ త్రోసిపుచ్చారు. సభలో అంత రాయాలు ఈలా కొనసాగుతూనే ఉన్నా, డాక్టర్ లోహియా తమ కంఠస్వరాన్ని హెచ్చించి. "విదేశాంగ మంత్రి సభలో మూడు సందర్భాలలో అవాస్తవ ప్రకటనలు చేశారు. ఆయన ఇక్కడే ఉన్నారు. ఆయనఎందుకు ఇప్పుడు మాట్లాడటం లేదు." అని అరిచారు.

సభ్యులు ప్రశాంతంగా మెలగాలని డిప్యూటీ స్పీకర్ అన్నారు సద్యువి లేఖను విదేశాంగ శాఖకు పంపానని వారి సమాధానాన్ని ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించేటి తాను చర్చ అనుమతించ జాలనని డిప్యూటీ స్పీకర్ అన్నారు.

తాను నేటి రాత్రి ఢిల్లీ నుండి వెడుతున్నానని, అందుచేత నేడు మధ్యాహ్నమే ఈ విషయాన్ని చర్చకు పెట్టాలని డాక్టర్ లోహియా కోరగా "పిల్లి తే ప్రయత్నిపాను" అని డిప్యూటీ స్పీకర్ అన్నారు.

పరిశ్రమలకు అవసరమైన స్థలాలు

ధర తగ్గింపునకు ముఖ్యమంత్రి విముఖత

హైదరాబాద్, డిసెంబర్ 11 (పి టి.ఐ)

ప్రైవేట్ పరిశ్రమలకు అవసరమైన స్థలాలు తక్కువ ధరలకు లభించేవిధంగా చర్యలు గైకొనవలానికి ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి నేడు విముఖత ప్రకటించారు.

అయు పరిశ్రమలకు ముడివరుకుల పరఫరా గురించి శాసన మండలిలో రెండు గంటలసేపు సాగిన చర్చలో ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకొని, మాట్లాడుతూ, పరిశ్రమల యజమానులు లక్షలు, కోట్ల ధనాన్ని పరిశ్రమలపై వినియోగించగలిగినప్పుడు, వేద రైతులకు కొంత లాభం కలగకుండా నివారించడానికి కారణం లేదని అన్నారు

పరిశ్రమలకు అవసరమైన స్థలాలకు యజమానులు ఎక్కువ ధర పెట్టకుండా చూడడానికి భూముల ధరలను తగ్గించాలని ఒక సభ్యుడు సూచించారు. ఇది వరకే తనకు ఈ ప్రతిపాదన చేసారని దీనిని తాను త్రోసిపుచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు.

జీతాలు ముట్టని ఉపాధ్యాయుల సమస్య

సత్వరచర్యలు గైకొనగలమని విద్యామంత్రి హామీ

హైదరాబాద్, డిసెంబర్ 11

జీతాలు ముట్టకపోవడంవల్ల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనించినదని. ఈ విషయంలో సత్వరచర్యలు గైకొనగలమని శ్రీ పి. బి టి రాజు నేడు కౌన్సిల్‌లో హామీనిచ్చారు

సవరణ 1 నుండి. ఇంటర్ వరకు ఔటెంటల్ పెండరికి పాఠశాలలలో ఉపాధ్యాయులకు జీతాలు అందకపోవడంపై శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రవేశపెట్టిన ఒక కాల్ అటెన్షన్ తీర్మానాన్ని పురస్కరించుకుని వర్షాటనపడుతూ శ్రీ పి. వి. జి. రాజు పైవిధంగా హామీనిచ్చారు.

మునిసిపాలిటీల బిల్లు సెలెక్ట్ కమిటీకి నివేదన

ఆక్ట్రాయ్‌పన్ను ప్రతిపాదనపట్ల అసెంబ్లీలో పలువురు సభ్యుల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 11

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల బిల్లును అసెంబ్లీ నేడు జాయింట్ సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపింది బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు పంపాలని మాజీమంత్రి ప్రతిపక్షం ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది

బిల్లుకు సారధ్యం వహించిన మునిసిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య. రెండు రోజుల సాధారణ చర్చకు సమాధానం ఇస్తూ ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులకు ఇతోధికాధికారాలు కల్పించే నిమిత

లాతిత్లా, దుమాబారి ప్రాంత మంతటా నిర్విరామంగా కాల్పులు

షిలాంగ్ డిసెంబర్ 11 (పి. టి. ఐ)

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతిత్లా దుమాబారి మండలంలో నిర్ధారణ జరిగేవరకు "పరిస్థితి యథాతథంగా ఉండాలని అంగీకరించిన ప్రాంతాలలో" అంతటా నిన్న రాత్రి పది గంటల తర్వాత కాము ఎట్టి ప్రేరణ లేకుండానే ప్రారంభించిన కాల్పులను పాకిస్తాన్ సాయుధ దళాలు నేడు కొనసాగించినట్టు ఇక్కడికి చేరిన అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ సైనికులపై సోమవారం భారత కస్టమ్స్ అధికారులు కాల్పులు జరిపినట్టు తెలిసింది. తూర్పుపాకిస్తాన్ రైఫిల్ దళానికి చెందిన సైనికులు కొందరు అక్రమంగా భారత భూభాగంలోకి ప్రవేశించినట్టు తెలిసింది. వారు తిరిగి వెళ్లిపోయేవరకూ కాల్పులు కొనసాగిస్తూనే ఉన్నట్టు తెలుస్తున్నది.

"పూర్తిగా అనుమానం. నిర్దిష్టమైన కారణం లేకుండా ఈ కాల్పులకు లాతిత్లా, దుమాబారి ప్రాంతంలోని సరిహద్దు స్థావరంలోని బలగాలు సంయమనం రీతిలో ఎదురు కాల్పులు జరపవలసి వచ్చింది." అని అధికార ప్రతినిధి అన్నారు.

ఈ సంఘటనపట్ల అస్సామ్ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌కు తీవ్ర ఆక్షేపణ తెలిపింది. సరిహద్దులోని తమ పాయుధ బలగాలు అదుపులో ఉంచవలసి దనికూడా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అస్సామ్ ప్రభుత్వ అభ్యర్థించినది.

భారత దళాలకు జనన నష్టం కలిగినట్టు తెలిసే వార్త లేవీ ఇంతవరకు అందలేదు

లోబాచెర్రా వద్ద పాక్ కాల్పుల వార్తపై నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (పి టి ఐ)

అస్సామ్-తూర్పుపాకిస్తాన్ సరిహద్దు లోని లాతెర్రా ప్రాంతంలో పాకిస్తాన్ కాల్పులు జరిపాయన్న వార్త రాకూ వేరొక నెహ్రూ నేడు లోక్ సభలో ప్రకటిస్తూ, ఈసమాచారం అందేవరకు కాల్పులు జరగకుండా నిలిపివేయాలని పాకిస్తాన్‌ను కోరామన్నట్టు కూడా పేర్కొన్నారు.

ఉభయపక్షాలలో ఎవరికీ జన నష్టం సంభవించినట్టు సమాచారమేమీ లేదని, అస్సామ్ ముఖ్యమంత్రి పూర్తివివరాలకు ఎదురు చూస్తున్నామని ప్రధాని అన్నారు.

ప్రాంతంలో సరిహద్దు నిర్ధారణ జరిగేవరకే యథాస్థితి కొనసాగుతుందని ప్రధాని వివరించారు

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో తీవ్ర పరిణామాలు సంభవించినట్టు సమాచారమేమీ లేదని, ఇలాటి ప్రశ్నకు నిర్దుష్టమైన సమాధానం చెప్పడం కష్టమని ప్రధాని అన్నారు "అలా అరుగుతు గనే చేస్తుంటే కుదరదు" అని ప్రధాని చెప్పారు పాకిస్తాన్ తరఫున లో శోభద్దారని ఎన్నో సార్లు శివలం సరిహద్దు మాత్రమే అరిగిందని ప్రధాని అన్నారు.

కూలిపోయే గృహాన్ని పోలిన ప్రణాళిక

న్యూఢిల్లీ డిసెంబర్ 11

శ్రీ నాథ్‌పాయ్ లోక్ సభలో ప్రవేశపెట్టిన మూడవ తృతీయ ప్రణాళికను కూలిపోయే స్థితిలో ఉన్న గృహంతో పోల్చారు గోడలు, స్తంభాలు శిథిలమై కూలిపోయే స్థితిలో ఉన్న భవనం వంటిది తృతీయ ప్రణాళిక అని ఆయన అన్నారు.

నిరుద్యోగ నివారణ సమానావకాశాల కల్పన, వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధి మొదలైన రంగాలలో అభివృద్ధి సాధించడంలో మనం విఫలమైనప్పటికీ, స్థూలంగా చెప్పాలంటే ప్రణాళిక నిర్వహణ విజయవంతంగానే సాగుతూఉన్నదని ఆయన వ్యగ్యధోరణిలో విమర్శించారు.

స్పీకర్‌కు స్వర్ణకారుల విజ్ఞాపనపై దరఖాస్తుల సంఘం పరిశీలన

హైదరాబాద్, డిసెంబర్ 11 (ఎ. యస్. యస్.)

స్వర్ణకారుల తరఫున శాసన సభ్యుడు శ్రీ రామచంద్రరావు దేశపాండేతనకు సమర్పించిన విజ్ఞాపనపత్రాన్ని పరిశీలన కొరకు దరఖాస్తుల సంఘానికి పంపగలనని నేడు అసెంబ్లీలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

నగరంలో చౌక దుకాణాల సంఖ్య తగ్గింపు

కారణాలపై అసెంబ్లీలో మంత్రి బలరామిరెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 11

జంట నగరాలలో చౌక దుకాణాల సంఖ్యను తగ్గించవలసివచ్చినదని మునిసిపల్ కార్పొరేషన్ ప్రభుత్వం ఆదేశించినదని అసెంబ్లీలో నేడు శ్రీ కొత్తూరి సీతయ్య గుప్త శ్రీ బి. రామదేవ్ స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి తెలియజేసారు

చౌక దుకాణాలకు బియ్యం సరఫరాలను తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వ విధానం దృష్ట్యా నగరంలో చౌక దుకాణాలను ఒక అధికారి తనిఖీచేసి, సమర్పించిన నివేదిక ప్రకారం మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహించే దుకాణాల సంఖ్యను 62 నుంచి 41కి తగ్గించినట్టు మంత్రి వివరించారు

చౌక దుకాణాల సంఖ్యను తిరిగి పెంచించే అవకాశం కలదా అని శ్రీ రామదేవ్ ప్రశ్నించగా అట్టి అవకాశం లేదని మంత్రి జవాబు చెప్పారు

ఎలినార్ రూజ్వెల్ట్ తపాలా బిళ్లలు జాన్సన్‌కు బహూకరణ

వాషింగ్టన్, డిసెంబర్ 12

ఎలినార్ రూజ్వెల్ట్ మానవ స్వతంత్రాల రంగంలో అరిసిన కృషిని అభినందించి నిమిత్తం భారత ప్రభుత్వ విడుదల చేసిన తపాలా బిళ్ల కాలూకు అయిదు షీట్లను అమెరికాలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ మంగళవారాడు ప్రెసిడెంట్ జాన్సన్‌కు బహూకరించారు

అమెరికాలో జరిగే మానవస్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఈ పోస్టు బిళ్ల బహూకరణ ఒక భాగం

కొరియా, ఘానా రాయబారులు కూడా ఎలినార్ రూజ్వెల్ట్ స్మారక తపాలా బిళ్లలను ప్రెసిడెంట్ జాన్సన్‌కు సమర్పించారు అమెరికా మాజీ ప్రెసిడెంట్ స్వర్గీయ ఫ్రాంక్లిన్ డిలానో రూజ్వెల్టు సతీమణి ఎలినార్ రూజ్వెల్టు మానవ స్వతంత్రాల రక్షణకు సమితిలో మా అమెరికాలో మా కొనసాగించిన గొప్ప కృషిని హర్షిస్తూ అమెరికా ప్రభుత్వం ఈ సంవత్సరం ఒక తపాలా బిళ్లను విడుదల చేసింది.

భారత దేశం విడుదల చేసిన తపాలా బిళ్లపై శ్రీమతి రూజ్వెల్టు బొమ్మ ఉన్నది అలా బొమ్మ క్రింద ఇటా ఒక లేఖ చదివింది: "ఎలినార్ రూజ్వెల్టు మానవ స్వతంత్రాల ప్రకటన వదిహేనవ వార్షికోత్సవం 10, డిసెంబర్ 1963"

ప్రేతాత్మలపై సైతం పెకింగ్ ప్రభుత్వం పెత్తనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

చేటి చైనాలో బతికిఉన్నవారి పరిస్థితి దేవుడెరుగు. చనిపోయిన వారికి కూడా శాంతి కరువైపోయింది చైనాలో పూర్వ ప్రభుత్వం శ్మశానాల నిమిత్తం భూములు అమ్మేది కాని ప్రస్తుత ప్రభుత్వం ఏ భూములు మూడేళ్ళ వరకు మాత్రమే అద్దెకు ఇస్తున్నది మూడేళ్ళ తర్వాత మళ్ళీ ఆ భూమి ప్రభుత్వానికి చెందుతుంది. అక్కడ ఉన్న సమాధులను త్రవ్వేసి శవాలను తొలగించివెయ్యాలి

అంతేకాదు చేటి చైనాలో అఖరికి శవపేటికల ధరలు కూడా విపరీతంగా పెరిగి పొయ్యాయి పామాన్య మానవులకు అందుబాటు లేనంతగా పెరిగాయి వీటి ధరలు చెక్కతో తయారైన ప్రకటం శవపేటికకైతే దాదాపు 70కోన గోలు కూపన్లు సమర్పించుకోవలసివస్తున్నది ఇప్పటికే ఇబ్బందులపాలైన ఆరకటు జాలకు ఇన్ని కూపన్లు ఇచ్చుకోవలసి వచ్చేసరికి మరింత ఇరకాటంగా ఉంటున్నది

92 సిపిసి క్రింద దావా వేయడానికి అర్హతలు

నిజాం ధర్మసంస్థ ట్రస్టీల అపీలుపై హైకోర్టులో శ్రీ కృష్ణమీనన్ వివరణ

హైదరాబాద్ డిసెంబర్ 11 (ఎ యస్ యస్.)

"92 సి. పి. సి. నిబంధనమేరకు "స్కీము సూటు"ను క్రమంగా వేల కొట్టివేయటానికి పార్టీల జీవనాధారమైన ఆస్తికి అడ్వర్స్ ఇంపాక్ట్ ఏవిధిత ప్రధానమైన కారణాలు వ్యక్తము యొక్క వేదుకు పుర్యాయంగా పుచేసేగాని, దానినుండి ఎట్టి న్యాయమూ ఉద్భవించుకాదు" అని ఖాన్ బహదూర్ సి. ఆర్. రాజూపూర్ వాలా తరఫున ప్రధాన న్యాయవాది శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జస్టిస్ శ్రీ పి. సత్యనారాయణ న్యాయమూర్తి శ్రీ పి. నరసింహారావు అయ్యర్ న్యాయస్థానంలో. సివిల్ మిసిలేనియస్ సూటు విచారణకు వచ్చినపుడు చెప్పారు.

నిజాం దారాబాద్‌లోగల సిటిసివిల్ కోర్టు ప్రధాన జడ్జి శ్రీ. స్. జబ్బార్ రెడ్డి అందరు ట్రస్టీలను నిజాం ధార్మిక ట్రస్టు కార్యదర్శిని తొలగించి, ప్రధాన సూటు పరిష్కారం అయ్యేవర్యంతం ట్రస్టువ్యవహారములను నిర్వహించటానికి, జాయింటు రిసీవర్లుగా ప్రెస్ ముకరంజాను, శ్రీ అనంత రామన్‌ను నియమించినన్న ఉత్తరువు పైన ఈ అపీలు జరిగింది.

ట్రస్టీ పదవినుండి తొలగించబడిన శ్రీ మహబ్ అలీ, తరఫున ప్రధాన న్యాయవాది శ్రీ ఎ. రామస్వామి అయ్యంగార్, నిన్నటివాదాన్ని ప్రారంభిస్తూండగా, శాశ్వతాలిక ప్రధాన న్యాయమూర్తి యిలా ప్రశ్నించారు

"ట్రస్టీలలోర్డు, 1964వ సంవత్సరపు పేషనల్ క్లాంక్లు రు 32 లక్షలు చెల్లవగల యట్టి వాటిని డిపాజిటు చేయటానికి, ఆర్థిక సలహాదారు పేర అధికారం యిస్తూ చేసిన తీర్మానాన్ని మీరుదాఖలు చేయగలరా"

శ్రీ అయ్యంగార్ దానిని యిప్పుడే దాఖలు చేస్తానని చెప్పారు. కాని మధ్యాహ్నానికల్ల, యిట్టి పాలాశం గల తీర్మానం కనబడలేదని ఆయన న్యాయస్థానానికి నివేదించారు

సిర్‌పూరు పేపరుమిల్లులు, సెల్‌కొ వాటాలను గురించి, ఆడిటర్ల కంపెనీచేసిన రిమార్కులనుగురించి శ్రీ అయ్యంగార్ ప్రస్తావిస్తూ, ఆడిటర్లు పంపిన నివేదిక కాపీ వారి రిమార్కులతోకూడా ట్రస్టీలకు అందజేయబడినదని చెప్పారు. ఆడిటర్లు తెలిపిన ఆక్షేపణలకు ట్రస్టీలు తమ సమాధానములను అందజేశారు.

సెల్‌కొ వాటాల విషయంలో క్రింద కోర్టు విమర్శకు గురియైన అంశం, కంపెనీలా పరిపాలనాశాఖ మేనేజింగు ఏజన్సీ విధానాన్ని భావికాలంలో రద్దు చేసుకుంటదనే సమాచారం ట్రస్టీలకు తెలియచ్చినందువల్ల 1954-56సంవత్సరాలలో సెల్‌కో వాటాలను పాత వాటాని, హక్కుగల యట్టివాటిని విక్రయించటమేనని శ్రీ అయ్యంగార్ పూచించారు, నేటి మార్కెట్ ధరలను అనుసరించి ఈ వాటాల విలువ అధికార లాభదాయకంగాను ఉన్నది. ట్రస్టీలు పై కంపెనీ వాటాలను విక్రయించిన చర్యను భావికాల సంఘటనల దృష్ట్యా పరిశీలించకూడదని ఆయన చెప్పారు, ట్రస్టీల బోర్డు విధానాన్ని అనుసరించి, ప్రతివలదాయకం కాని వాటాలకు వెచ్చించిన సొమ్మునువిడుదలచేసి దానిని తిరిగి లాభదాయకమైన పారిశ్రామిక సంస్థలకు వినియోగించాలి

సాధారణమైన ఈ విధానాన్ని ఆడిటర్లు ఆమోదించారు, కాగా ఆడిటర్ల అధిక్షేపణను క్రమబద్ధంగాని చర్య జరిగిందనికాని అక్కడక్కడ నిర్లక్ష్యం చూపిన నిదర్శనములు ఉన్నవనికాని భావి చకూడదు ట్రస్టీల ప్రవర్తనపైనే ఎట్టి నిర్ణయానికి రావటానికి పూర్వపైన పేర్కొనిన అంశాన్ని గుర్తించవలసి ఉంటుంది

శ్రీ రామస్వామి అయ్యంగార్ తమ వాదాన్ని కొనసాగిస్తూ యింకా యిలా చెప్పారు

"ట్రస్టు కార్యదర్శియైన ఖాన్ బహదూర్ సిలి రాజాపూర్ వాలా. ట్రస్టును తన సొత్తనుగా భావించినట్టు స్థిరంగా వర్తనయానికి రావటంలో పొరపడింది"

సంగారెడ్డి తాలూకా స్వర్ణకారుల హర్తాళ్

సంగారెడ్డి, డిసెంబర్ 12

ప్రభుత్వం నిర్వహించిన పునరాలోచన సలహా సంఘ సభ్యులకు నిరసనగా స్వర్ణకారులు ఈ నెల 10వ తేదీన హర్తాళ్ జరిపారు పట్టణ వీధులగుండా స్వర్ణకారులు పెద్ద ఊరేగింపు జరిపారు. ఊరేగింపును సంఘ కార్యదర్శి శ్రీ విశ్వేశ్వర నిర్వహించారు ప్రస్తుత ఉన్న పునరాలోచన సలహా సంఘాన్ని రద్దుచేసి తిరిగి ప్రతి జిల్లా స్వర్ణకారుల ప్రతినిధులతో కూడిన మరొక సంఘాన్ని ఏర్పాటు చేయాలని వివాదాలు పరిష్కారం ప్రస్తుతం నిర్ణయించిన ఋణసహాయం 500 రూపాయల నుండి 2వేలవరకు పెంచాలని వీరు అభ్యర్థించారు. స్వర్ణకారులందరికీ పారిశ్రామికులుగా నమోదు చేసి వారి పిల్లలకు ఉచిత విద్య స్కాలర్ షిప్పుల సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

గుండేడు యువజన సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

కమలాపురం, డిసెంబరు 12

ఇక్కడికి వాలుగుమైళ్ళ దూరంలో గల గుండేడులో శ్రీ వి. సాంబశివరావు అధ్యక్షతన జరిగిన యువజన సంఘ వార్షిక సభ్య సమావేశానికి సభ్యులందరు హాజరయ్యారు

ఆ గ్రామ యువజన సంఘం పేరును రవీంద్ర భారత్ యువకుల సమాజ గ్రామాభ్యుదయానికి ప్రతిపాదనను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

అధ్యక్షులు; శ్రీ వి. సాంబశివరావు ఉపాధ్యక్షులు: యస్. శంకరయ్య కార్యదర్శి; డి. ముకుందరావు ఎన్నికయ్యారు

పిల్లాంగ్‌లో పాక్ దౌత్య కార్యాలయం మూసివేతకు ఆదేశించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

రాజధానిలో భారత దౌత్య కార్యాలయం మూసివేత ఉత్తర్వును పునఃపరిశీలించాలన్న అభ్యర్థనను పాక్ ప్రభుత్వం నిరాకరించిన కారణంగా షిల్లాంగ్‌లోని పాకిస్తాన్ దౌత్య కార్యాలయాన్ని మూసివేయవలసిందిగా కొలంబోలోఉన్న ఇండియా పాకిస్తాన్‌ను కోరవచ్చు

ఇండియా అభ్యర్థనను తిరస్కరిస్తూ పాకిస్తాన్ గత వారంలో ఒక లేఖ పంపింది ఇండియా అభ్యర్థనను తిరస్కరించడం మాత్రమే కాక, లోగడ పంపిన లేఖలో కోరినవిధంగా ఈ నెల 15 నాటికి లాహోర్, సిహాలో దౌత్య కార్యాలయాన్ని మూసివేసితీరాలని కూడా పాకిస్తాన్ ఈ లేఖలో కోరింది.

కర్నూలు పుస్తకాల వ్యాపారికి జుర్మానా

కర్నూలు, డిసెంబర్ 12

అశ్లీల సాహిత్యమును తన స్వాధీనములో మంచుకొని ప్రజలకు అమ్ముచున్నాడను నేరమునకై ఐ. పి. సి. 292 సెక్షను క్రింద పారంగ జల రామయ్యకు కర్నూలు మొదటిశ్రేణి మేజిస్ట్రేట్ రూ 50లు జుర్మానా విధించారు.

ముద్దాయి పుస్తకాలు తన స్వాధీనంలోఉన్నట్లు అంగీకరిస్తూ అది విక్రయించలదని తనకు తెలియదని తెలుపుచున్నాడు. మేజిస్ట్రేటు అతనిని దోషిగా భావించి పైవిధంగా శిక్షవిధిస్తూ పొమ్ము తెల్లంచనిదో ఒకనెల విడిపైదు అనుభవించాలని తీర్పు చెప్పారు. ముద్దాయి అర్మాపీ చెల్లించాడు.

రోదసి పరిశోధనలో కృత్రిమ ఉపగ్రహాల ప్రధాన పాత్ర

మద్రాసులో ప్రదర్శన ప్రారంభం

మద్రాసు, డిసెంబర్ 12

ఉపగ్రహాలను ప్రయోగించటం ద్వారా వ్యోమ పరిశోధనకు అమెరికా పాటిస్తున్న కృషిని మద్రాసు యూనివర్సిటీ ఫిజిక్సు ప్రొఫెసర్ డాక్టర్ జి. ఎస్. రామచంద్రన్ ప్రశంసించారు నేటి ఉదయం. యూనివర్సిటీ పరీక్షల హాలులో "పేస్ మోబిల్" అనే సంచార అంతరిక్ష శాస్త్ర ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు అమెరికా జాతీయ వైమానిక, వ్యోమ పరిశోధన సంస్థ (నాసా) ఈ ప్రదర్శనాన్ని రూపొందించింది.

గత ఆరు సంవత్సరాలలో వ్యోమ పరిశోధనలో అమెరికా, రష్యాలు గొప్ప విజయాలను సాధించినవని చెబుతూ డాక్టర్ రామచంద్రన్ "కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించటం ద్వారా, వాతావరణ శాస్త్రం, భౌగోళిక విషయాలు తదితర అంశాలలో అమూల్య సమాచారాన్ని సేకరించటంలో అమెరికా రష్యాను అధిగమించినదని చెప్పారు. అమెరికా ఇప్పటికి మొత్తం 200 కాకా ఉపగ్రహాలను ప్రయోగించిందని చెబుతూ, వీటి ద్వారా అమూల్య సమాచారం సేకరించబడిందన్నారు. డాక్టర్ రామచంద్రన్ వచ్చే కొలది సంవత్సరాలలో అన్య గ్రహాలలో జీవకోటి ఉన్నదీ లేనిదీ, లేక జీవకోటి పుట్టుకకు అనువైన పదార్థమేదైనా ఉన్నదా, అన్న విషయాలను తెలుసుకోటానికి సమాచారం అందవచ్చునపే అవకాశాన్ని ఆయన వెల్లడించారు.

గత మాసం తుంబాలో ఉపరి వాతావరణ సమాచార సేకరణకు ప్రారంభించబడిన సౌండింగ్ రాకెట్ల ప్రయోగాన్ని కూడా ఈ సందర్భంలో ప్రస్తావించారు

అమెరికా సమాచార కార్యాలయంలోని యూనివర్సిటి కార్యక్రమాల అధికారి శ్రీ ఫిలిప్స్ పి. కవర్డ్ అతిథులకు స్వాగతం చెప్పారు.

భారత పరమాణుశక్తి సంస్థ, నాసా ఉమ్మడి అధ్వర్యాన ఆదుమాసాలపాటు 32 నగరాలలో పర్యటిస్తున్న ఈ "పేస్ మోబిల్"లో ముఖ్య నాసా ఉపగ్రహాలు వాటిని ప్రయోగించే రాకెట్లు, మనిషి అంతరిక్షంలో పయనించే మందిరం నమూనాలు ఉన్నవి.

అదనపు భూమి శిస్తు

(2వ పేజీ తరువాయి)

వివిధ జిల్లాలలో వల్లపుశిస్తు మెట్టశిస్తులు మొత్తంలో వచ్చిన పెరుగుదల యీ క్రింది పట్టిక ద్వారా తెలుపుతున్నారు.

జిల్లా	అదనపుశిస్తు చట్టానికి ముందు వల్లపు శిస్తు మెట్టశిస్తుల మొత్తం	అదనపు శిస్తు చట్టం తరువాత	పెరుగుదల
శ్రీకాకుళం	4409759	8528731	4118972
విశాఖపట్నం	3242060	5449298	2207238
తూర్పు గోదావరి	6362706	11522784	5160080
పశ్చిమ గోదావరి	7288855	12035740	4747886
కృష్ణ	6870847	13067080	6196733
గుంటూరు	7991178	13860260	5869083
నెల్లూరు	4874699	8348608	3473909
కడప	2097887	3587231	1489894
కర్నూలు	4953864	7787700	2833836
అనంతపురం	2274955	4411840	1136885
చిత్తూరు	2476205	4310287	1834082
అదిలాబాదు	1774375	3307077	1532702
నిజామాబాదు	4492650	7042937	2550287
మెదక్	4072171	6129724	2057553
నల్గొండ	3794439	5938888	2142449
కరీంనగర్	4246064	6564224	2318160
మహబూబ్ నగర్	3958877	6448641	2489764
ఖమ్మం	2685791	4020952	1335163
వరంగల్	3769260	5790542	2021282
హైదరాబాదు	2110949	2610194	599245
	82671030	139755670	57186652

ఈ పట్టికను బట్టి అదనపు శిస్తు చట్టం వల్ల వివిధ జిల్లాలలోను కోట్ల 72 లక్షల శిస్తు పెరిగిందని తెలుస్తోంది యిది మొత్తం పెరుగుదలకాదు రాష్ట్రంలో మెట్టభూములుగా వే నమోదయి ప్రభుత్వ జలాధారాల క్రింద తరిపాసుచేయ బడుతూ నీటి తీరువా ప్రత్యేకంగా వసూలు చేయబడే భూములు ఆంధ్రప్రాంతంలో దాదాపు 16 లక్షల ఎకరాలు ది వీటిలో నీటి తీరువాను పెంచుతూ ప్రభుత్వం జీవోలిచ్చింది దీనివలితంగా పెరిగిన శిస్తుపై పట్టికలో చేరలేదు అందువల్ల యీ మొత్తాన్ని కూడా కలుపుకొంటే అదనపుభారం 6కోట్లకు పైగానే వుంటుంది.

పేద ప్రజానీకం పరిస్థితి మెరుగు పడని మాట నిజమే: నెహ్రూ ఒప్పుకోలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

బృహత్తరమైన దేశాభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టేటప్పుడు నిరాశా పైఖరి తగదని. ఆత్మవిశ్వాసంతో స్థైర్యంతో ప్రజలలో చలించని నమ్మకంతో ఈ మహత్తర కృషిని కొనసాగించాలని ప్రధాని నెహ్రూ నేడు లోక సభలో విజ్ఞప్తి చేసారు.

ప్రణాళికా లక్ష్యమైన అభివృద్ధికృషి ఫలితంగా దేశప్రజలలో ఆత్యధిక సంఖ్యాకులు లాభపడినప్పటికీ, ఇంకా అనేకమంది ఈ పథకాలకాలను పొందలేదనే విషయం వాస్తవమేనని కూడా నెహ్రూ అంగీకరించారు.

దేశంలో అత్యధికమైన దారిద్ర్యం ఇప్పటికీ ఉండడం శోచనీయమని ప్రధాని విచారాన్ని వ్యక్తం చేసారు.

పేదప్రజల జీవనస్థాయిని పెంచడానికి కృషిచేయడం మన విద్యుక్త ధర్మమని ప్రధాని ఉద్ఘాటించారు ప్రణాళికా లక్ష్యమైన అభివృద్ధి ద్వారా దారిద్ర్యాన్ని చాలా వరకు నిర్మూలించగలిగామని ప్రధాని పేర్కొన్నారు. ప్రణాళికా మధ్యంతర సమీక్షపై పేదలోకసభలో జరిగిన చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రధాని పైవిధంగా అన్నారు

కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకృతం కావడాన్ని నిరోధించడానికి ప్రభుత్వంకాని ప్లానింగ్ కమిషన్ కాని సమర్థవంతమైన చర్యలేవీ గైకొనలేదని ప్రధాని ఒప్పుకున్నారు

కొందరు సభ్యులు వ్యక్తిగతంగా సమ్మతించినప్పటికీ, ఇకముందు ఈ విషయంలో కొన్ని గట్టి చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన అన్నారు.

ప్లానింగ్ కమిషన్ నిర్వహించిన పాత్రను సమర్థిస్తూ, కమిషన్ చేసిన కృషిని నెహ్రూ ప్రశంసించారు.

ప్లానింగ్ కమిషన్ దేశానికి అత్యంత అవసరమని, ప్లానింగ్ కమిషన్ లేనిపక్షమనం అడుగుబీసి అడుగు పెట్టకలామని శ్రీ నెహ్రూ అన్నారు.

వ్యవసాయోత్పత్తి సత్వరాభివృద్ధి చెందడానికి సుస్థిరమైన పునాదులువేయబడినవని ప్రధాని నెహ్రూ లోక్‌సభలో చెప్పారు.

తృతీయ ప్రణాళిక గురించి మధ్యకాల నివేదిక నిశ్చయంపైన లోక సభలో చర్చ పునః ప్రారంభమైనపుడు శ్రీ నెహ్రూ జోక్యం కలిగించుకొని వ్యవసాయ రంగంలోని ఫలితాలు విస్పష్టంగా లేకపోయినప్పటికీ, దేశంలో వ్యవసాయం విస్తృతాభివృద్ధి చెందిందన్నారు. భారత దేశం గత పన్నెండు సంవత్సరాలలోను పారిశ్రామికాభివృద్ధి గణనీయమైంది ఏ ఇతర దేశము, భారత దేశం ఉండిన పట్టి పరిస్థితిలో యింతటి గణనీయమైన అభివృద్ధిని పొందించిన కాలాన్నయినా కనుపించదు గత పన్నెండు సంవత్సరాలలోను దేశంలో జరిగిన అభివృద్ధి కృషిపైనపే భావి అభివృద్ధి యంతయును ఆధారపడి వుండటమే దీని ప్రాశస్త్యత అని శ్రీ నెహ్రూ చెప్పారు.

తృతీయ ప్రణాళిక కాలంలోని ప్రథమార్థ ఫలితాలను పరిశీలించేటప్పుడు, ప్లానింగు యొక్క సమగ్ర స్వరూపాన్ని సమగ్రవరకూ విస్తృతమైన విధానంగా పరిగణించాలని ప్రధాని అన్నారు ఈ ప్రణాళిక యొక్క ప్రథమ సంవత్సర ఫలితాన్ని, ప్లానింగు ప్రకారం నిర్ణయించిన ఫలితంగా ఎదవ వంతు వుండాలనే పద్ధతిపైన పరిశీలించకూడదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ప్రారంభంలో శ్రీ నెహ్రూ తుదర్పట్ల హర్షం ప్రకటించారు. కాని కొందరు సభ్యులు ఈ విషయాన్ని అవగాహన చేసుకున్న విధానానికి ఆయన కొంతవరకు ఆశ్చర్యపడి ఆశ్చర్యం తెలిపారు. అట్టి సభ్యులు ప్లానింగు యొక్క మూల సిద్ధాంతములను సరిగా అర్థం చేసుకోలేదనే విషయం గోచరిస్తూందని ప్రధాని అన్నారు. వారు ప్రణాళికను ప్రతిఘటించటం అర్థరహితమైనది నిరాధారమైనదియని శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ ఎస్. అ. రంగా మీప్లానింగుపట్ల మేము వ్యతిరేకులము.

శ్రీ నెహ్రూ సభ్యుని వక్తలందు దైవ శ్రీ మహావి ఉపన్యాసంలో ఈ విషయం చెప్పలేదు. ప్లానింగు కమిషన్‌ను నియమించటం ప్రజాస్వామిక సిద్ధాంతానికి విరుద్ధమని ఆయన చెప్పారు.

మీరుప్లానింగును వ్యతిరేకించటం లేదు కాని ప్లానింగునిర్వహణకు ఒక పద్ధతి వుండాలని మీరు కోరటం లేదు.

ప్లానింగు కమిషన్ నిపుణులతో కూడిన ఒక సలహా సంఘము వి శ్రీ నెహ్రూ చెప్పారు.ప్లానింగు సిద్ధాంతాన్ని,అభివృద్ధి అవగాహన చేసుకోలేదని ఉపన్యాసాల వల్ల వ్యక్తపడుతూందని ప్రధాని చెప్పారు.

జాతీయ కార్మికసంఘాల నాయకులుకలసి కట్టుగా పనిచేయడం అవసరం

ఐ ఎల్. టి డిమజ్దూర్ యూనియన్ వార్షిక సభలో నాయకుల విజ్ఞప్తి

వర్కాల, డిసెంబర్ 12

స్థానిక హై స్కూల్ ఆవరణలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర ఐ. ఎల్. టి డి కంపెనీ మజదూరు సంఘ వార్షిక సభ వార్షిక సభలో శ్రీ తమ్మారంగారెడ్డి అధ్యక్షతన ఈ నెలలో వ తేదీన ఇక్కడ జరిగినది

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ కాకాటి పరశింహారావు కంపెనీ చరిత్రను, వర్కాల వల్లి క్రాంతిలో జరిగిన కార్మిక ఉద్యమాన్నిగురించి వివరించారు. అధ్యక్షులు శ్రీ తమ్మారంగారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కాయకత్వములోగల స్టేట్ వర్కర్సు యూనియన్ ఏ విధంగా కంపెనీతో లాలూచీఅయి కార్మికులకు అన్యాయం చేసినదీ విమర్శిస్తూ కార్మికులు సంఘటితమై కార్మిక సంఘాలు మనం చేయాలి గాని కార్మికులకు హానిచేయకూడదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ భారతీయ మజదూర్ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ కాయల అప్పారావు మాట్లాడుతూ దేశంలో అనేక జాతీయ ట్రేడ్ యూనియన్లు ఉన్నప్పటికి దేశవిద్రోహకరమైనవి ఎ. ఐ. టి యు. సి. వారు కార్మికులకు తమకర్తవ్యత అస్థిలాగా వాడుకొనుట దురదృష్టకరమని జాతీయ ట్రేడ్ యూనియన్లు అన్నీ కలసి కార్మికులకు వ్యాయము చేకూర్చాలని అన్నారు.

కాలూరు జనసంఘ కార్యదర్శి శ్రీ గ్రంథే వెంకటేశ్వర్లు, కాలూరు కాంగ్రెస్ కార్యదర్శి జాక్టర్ తురగా వెంకటమజ్జారావు. స్థానిక సంఘాయతీ అధ్యక్షులు శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు స్థానిక ఐ. ఎల్. టి. డి కంపెనిమజ్ దూరు యూనియన్ కార్యదర్శి శ్రీ ఆనపర్తి జోసప్, మాట్లాడినారు అంధ్రాస్టేట్ ఐ. ఎల్. టి. డి కంపెని మజ్ దూరు యూనియన్ కార్యదర్శి శ్రీ గాదె వీరాంజనేయశర్మ ఇప్పటివరకు సంస్థ సాధించిన విజయాలను వివరించారు.

కాలేరు సంవత్సరానికి ఈ గ్రామీణ కార్మికులతో మాకున కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

శ్రీ తమ్మా రంగారెడ్డి, అధ్యక్షులు శ్రీ గాదె వీరాంజనేయశర్మ ఉపాధ్యక్షులు, శ్రీ కాయనఅప్పారావు ప్రధాన కార్యదర్శి, శ్రీ కాకాటి పరశి హాలాల సహాయకార్యదర్శి శ్రీ దుగ్గిరాల వెంకట కృష్ణమూర్తి కోశాధికారి కార్యదర్శి శ్రీ ఆనపర్తి జోసప్ వంద సమర్పణచెప్పారు.

సిద్దిపేటతాలూకా టోర్నమెంట్సు

సిద్దిపేట, డిసెంబర్ 12

సిద్దిపేట తాలూకా టోర్నమెంట్సు ఈ నెల 6, 7, 8, తేదీలలో స్థానిక ప్రభుత్వ హైయర్ సెకండరీ స్కూల్ ఆవరణలో జరుపబడినవి దీన్ని తాలూకా టోర్నమెంటు కమిటి అధ్యక్ష